# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 గురువారం 24 అక్టోబర్ 2024

Digital Edition


## వయనాడ్ కు ఇద్దరు ఎంపీలు..

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీవయనాడ్ లోక్సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. దానిలో భాగంగా బుధవారం ఆమె నామినేషన్ వేశారు. తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు వెంట రాగా ఆమె నామినేషన్ పత్రాలు సమర్పించారు."నేను 17 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు తొలిసారి నా తండ్రి కోసం ప్రచారంలో పాల్గొన్నాను. 35 ఏళ్ల న రాజకీయ జీవితంలో నా తల్లి, సోదరుడు, నా తోటి నేతల కోసం ప్రచారంలో పాల్గొన్నాను. కానీ నాకోసం ప్రచారంలో పాల్గొనడం ఇదే తొలిసారి. వయనాడ్లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీచేస్తున్న నాకు మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, నా కుటుంబానికి కృతజ్ఞతలు. మీరు అవకాశం ఇస్తే.. మీకు ప్రాతినిధ్యం వహించడాన్ని నేను గౌరవంగా భావిస్తాను" అనిఆమెవెల్లడించారు.కొద్దినెలల క్రితం వయనాడ్లో కొండచరియలు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆ ప్రకృతి విపత్తులో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు ఇళ్లు వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాల్సి వచ్చింది. "నా కళ్లతో ఆ వినాశనాన్ని చూశాను. కుటుంబాలను కోల్పోయిన పిల్లల్ని చూశాను. పిల్లల్ని కోల్పోయిన తల్లుల్ని





కలిశాను. సర్వస్వం కోల్పోయిన కుటుంబాలతో మాట్లాడాను. ఇంత కష్టంలోనూ ఒకరికొకరు సహకరించుకోవడం నన్ను ఆశ్చర్యపర్చింది. ఇలాంటి వ్యక్తుల మధ్య భాగం కావడం గొప్ప గౌరవం" అని అన్నారు. ఈ సందర్భంగా తన సోదరిని ఉద్దేశించి ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడారు. "వయనాడ్కు ఇద్దరు ఎంపీలు ఉంటారు. ఒకరు అఫీషియల్, మరొకరు అనఫీషియల్. ఈ ఇద్దరు లోక్సభలో మీ సమస్యలను లెవనెత్తుతారు" అంటూ ప్రియాంక విజయంపై ధీమా వ్యక్తం చేశారు. వయనాడ్లో 2019 లోక్సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్పై 4.3లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. 4.3లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.6లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాహుల్ రాజీనామాతో జరుగుతోన్న ఉప ఎన్నికలో ప్రియాంకను ఐదు లక్షల మెజార్టీతో గెలిపిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేసింది. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతోపాటు వయనాడ్ లోక్సభ ఉప ఎన్నిక నవంబర్ 13న జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఇక సుదీర్ఘ కాలం తర్వాత కుమార్తె నామినేషన్ వేళ.. సోనియా కేరళలో పర్యటించారు.

## భయపడే వారెవరూ లేరు...

ప్రజా గొంతుక డెస్క్ లీగల్ నోటీసులతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పంపిన లీగల్ నోటీసులపై





ఆయన స్పందించారు. "నన్ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీసులు ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోంది. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. నాపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆగే అందుకు బదులుగానే నేను మాట్లాడాను. ఆయ బాగోతం ప్రజలకు తెలుసు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చాను. లీగల్ నోటీసులకు నోటీసులతోనే బదులిస్తా. మేం చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులం. చట్టం, న్యాయం ప్రకారం ముందుకు వెళ్తాం." అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## హైకమాండ్ నిర్ణయమే చేరికలు ..

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసమ్మతి నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించడంపై అసంతృప్తి వ్యక్తం చేయడంపై ఆయన స్పందించారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవాలన్నది హైకమాండ్ నిర్ణయమని తెలిపారు. దాని ప్రకారమే ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసమ్మతి నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించడంపై అసంతృప్తి వ్యక్తం చేయడంపై ఆయన స్పందించారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవాలన్నది హైకమాండ్ నిర్ణయమని తెలిపారు. దాని ప్రకారమే ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని స్పష్టం చేశారు.,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రతిష్ఠకు ఎక్కడా భంగం వాటిల్లదని మహేశ్కుమార్ గౌడ్ తెలిపారు. గంగారెడ్డి హత్యపై ఉన్నతాధికారులతో మాట్లాడామని పేర్కొన్నారు. హత్య కేసులో విచారణ జరుగుతుందని.. త్వరలోనే అన్ని విషయాలు తెలుస్తాయని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే జీవన్ రెడ్డితో మాట్లాడానని చెప్పారు. జీవన్ రెడ్డి ఆవేదనతో మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. కొత్తగా వచ్చిన నాయకులు పాత నాయకులను కలుపుకోవాలని సూచించారు. జగిత్యాలలోనే కాదు ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు.నేనూ కాంగ్రెస్ నాయకుడినే అని చెప్పుకోవాల్సిన దుస్థితి వచ్చింది.ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి ఇవాళ మరోసారి తన ఆవేదన వెల్లగక్కారు. కాంగ్రెస్ పార్టీపై తనకు ఎలాంటి కోపం లేదని.. ఇది తనకు సొంతిళ్లు లాంటిదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో తనకు నాలుగు దశాబ్దాల అనుబంధం ఉందని.. కానీ ఇప్పుడు తన అనుభవమే ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఒక అశక్తుడిలా మారిపోయానని.. నాలుగు నెలలుగా అవమానాలకు గురువుతున్నానని బయటపెట్టారు. నేనూ కాంగ్రెస్ నాయకుడినే అని చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించారు.పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించారు. జగిత్యాలలో తమదే అసలైన కాంగ్రెస్ కుటుంబం అని ఆయన స్పష్టం చేశారు. ఇదే జీవన్ రెడ్డి ఎన్టీఆర్ మంత్రి వర్గం నుంచి బయటకు వచ్చేసి నాదెండ్ల భాస్కర్రావు మంత్రివర్గంలో చేరి ఇంకో పార్టీతో కలవలేదా అని ప్రశ్నించారు.



## దారుణాలకు చంద్రబాబే బాధ్యత వహించాలి



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలకు చంద్రబాబే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్. పోలీసులు రెడ్ బుక్ పాలనలో నిమగ్నమయ్యారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు . ఏపీలో లా అండ్ ఆర్డర్ ఎలా ఉందో సహానా ఘటన చూస్తే అర్థమవుతోందన్నారు.గుంటూరు జీజీహెచ్లో సహానా కుటుంబ సభ్యులను నేడు జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి వద్ద వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో దారుణ పరిస్థితులు ఉన్నాయన్నారు. దళిత చెల్లి పరిస్థితిని చూస్తే శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదని,. శాంతిభద్రతలు దిగజారిపోయాయని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ అధికారంలొ ఉన్న సమయంలో అక్కచెల్లెమ్మలకు భరోసా ఉండేదని, దిశ యాప్ ద్వారా ఆపదలో ఉన్న మహిళలకు అండగా నిలిచామనిచెప్పారు.నిందితుడు తెలుగుదేశం పార్టీనే.. ఈ ఘటనలో నిందితుడు నవీన్ చంద్రబాబుతో కలిసి దిగిన ఫొటోలు ఉన్నాయని,. స్థానిక ఎంపీతో కూడా సన్నిహితంగా ఉన్నాడని అన్నారు.. అధికారం అండతోనే నిందితుడు బాధితురాలిపై శారీరకంగా, లైంగిక దాడి జరిపి ఆసుపత్రిలో జాయిన్ చేసి వెళ్లిపోయాడన్నారు.. యువతిపై మృగాళ్లలా దాడి చేశాడని,. యువతి దేహంపై కమిలిన గాయాలు ఉన్నాయన్నారు.. ఇవన్నీ కళ్లేదుటే కనిపిస్తున్నా ప్రభుత్వం దాచిపెట్టే ప్రయత్నం చేస్తోందని జగన్ ఆరోపించారు. నిందితుడు అధికార టీడీపీకి చెందిన వాడు కాబట్టే అతడిని నిస్సిగ్గుగా కాపాడుకుంటున్నారని మండిపడ్డారు. ఈ దారుణ ఘటనపై స్థానిక మంత్రి, హోంమంత్రి కనీసం స్పందించలేదని అంటూ తాను ఇక్కడికి వస్తున్నా అని తెలిశాకే టిడిపి నేతలు ఆసుపత్రికి వచ్చారన్నారు.

## భార్యలు రోడ్డెక్కితే భర్తలను సస్పెండ్ చేయడం దారుణం.



ప్రజా గొంతుక డెస్క్ మాజీ సీఎం కేసీఆర్ పోలిసుల్ని మనుషులుగా చూస్తే.. సీఎం రేవంత్ రెడ్డి మర మనుషులుగా భావిస్తున్నారని మాజీ ఐపీఎస్, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు.తెలంగాణలో స్పెషల్ పోలీసులు నెలలో 26 రోజులు వరుసగా విధులు నిర్వహించాలి. అనంతరం, నాలుగు రోజులు మాత్రమే సెలవు తీసుకుని వెసులు బాటు ఉంది. దీంతో తమ భర్తలు కుటుంబానికి, పిల్లలికి దూరంగా ఉండాల్సి వస్తుందంటూ నల్గొండలో పోలీస్ కుటుంబాలు ఆందోళన బాటపట్టాయి. వారి ఆందోళనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రభుత్వం విధులు నిర్వహిస్తున్న పోలీసుల్ని సస్పెండ్ చేసింది. ప్రభుత్వ నిర్ణయంపై తెలంగాణ భవన్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.నల్లగొండలో భార్యలు రోడ్డెక్కితే భర్తలను సస్పెండ్ చేయడం దారుణం. సస్పెండ్ చేసిన కానిస్టేబుల్ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి.ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.నల్లగొండలో భార్యలు రోడ్డెక్కితే భర్తలను సస్పెండ్ చేయడం దారుణం. సస్పెండ్ చేసిన కానిస్టేబుల్ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి. పోలీసులే నిరసన చేయటమంటే దేశ భద్రతకు సంబంధించిన అంశంగా చూడాలి. భర్తలు ఇబ్బందులు పడ్తుంటే భార్యలు సమ్మె చేస్తే తప్పేంటి. పోలీసులే సమ్మె చేయటం దేశంలోనే తొలిసారి. 26రోజులు పొడవునా డ్యూటీ చేస్తే 4రోజులు సెలవు ఇస్తామనడం దారుణం. పాత పద్ధతిలో 15రోజులు డ్యూటీ చేస్తే.. 4రోజులు సెలవులు ఇవ్వాలి.తెలంగాణ పోలీసుల్లో అశాంతి ఉంది. ఇది ప్రమాదకరం. తెలంగాణలో శాంతిభద్రతలు దారుణంగా పడిపోయాయి. హైదరాబాద్లో వృద్ధ దంపతులను హత్య చేస్తే కనీసం సీసీ టీవీలు పనిచేయటం లేదు. హోంమంత్రిగా రేవంత్ రెడ్డి ఒక్కరోజైనా సమీక్ష చేశారా?. కేటీఆర్, హరీష్ రావు మీద ఎన్ని కేసులు పెట్టారనే దానిపై మాత్రమే రేవంత్ సమీక్ష చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతలపై పెట్రోల్ పోయాలన్న మైనంపల్లిపై సుమోటోగా కేసు నమోదు చేయాలి. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన మీద కాకుండా రాజకీయ ప్రత్యర్థుల మీద దాడులకే రేవంత్ సమయం కేటాయిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.

# సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక అక్టోబర్ 23 డివిజన్ ప్రతినిధి శిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



పట్టణ పరిధిలోని ముత్యాలమ్మ కాలనిలో ఏర్పాటు చేసిన పట్టణ ఫారెస్ట్ కార్యాలయం నుంచి పర్వతాలు చెరువు వరకు నిర్మించే సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే వార్డు కౌన్సిలర్ భూదేవి సైదులు శాలువాతో సత్కరించారు.గత పాలకులు వార్డులలో ఎటువంటి అభివృద్ధికి తోడ్పడలేదని తన దృష్టికి రావడంతో కాలనీవాసుల సమస్యలు తీర్చడం కోసం సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు.దేవరకొండ మున్సిపల్ పరిధిలోని పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొన్ని ,పాఠశాలలోని,సదుపాయాల,చెత్త,మరుగుదొడ్ల,నిర్వహణ,సిజనల్ జ్వరాలు,తీసుకోవలసిన జాగ్రత్తల పై గురించి, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్ని,విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,వైస్ చైర్మన్ ఎం డి రహాత్ అలీ,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీ జాని యాదవ్,వార్డు కౌన్సిలర్లు భూదేవి సైదులు, డి సి శ్రీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు శిరంథాష్ కృష్ణయ్య,యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, పి ఏ సి ఎస్ చైర్మన్ కొంఢ్ర శ్రీశైలం యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పగడిమరి రఘురాములు, కౌన్సిలర్ జయ ప్రకాష్, ఉమామహేశ్వర్,యువజన విభాగ నాయకులు బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వంతోఆదుకున్న వార్డు కౌన్సిలర్.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.



జోగులాంబగద్వాలపట్టణం నందు (7వ) వార్డు దౌదర్పల్లి పిల్లిగుండ్ల కాలనీలో ఎవరు లేని సమయంలో తెలియని కారణాలతో మంటలు స్తంభించిగుడిసెమొత్తంకాలిపోయింది.బుడగ జంగాల చిట్టి మిట్టి జమ్ములమ్మ భర్త చిట్టి మిట్టి రాముడు ఒంటరి మహిళ ఆమెకు(5) మంది చిన్న పిల్లలు వారిని స్కూలుకి పంపి ఆమెజమ్మిచెడుజమ్ములమ్మఆలయముకువెళ్ళింది. తిరిగిమధ్యాహ్నం1:30సమయంలోఇంటికివచ్చేసరికి మంటలతో గుడిసెమొత్తందగ్ధమైనది. గుడిసెలో ఉన్న వస్తువులు, దుస్తులు, టీవీ,కూలర్,చెక్కమంచం,మరియు బియ్యము నిత్యవసర వస్తువులు, విలువైన పత్రాలు,కొంత నగదు కాలిపోవడంతో ఆమె దిక్కు తోచని స్థితిలోఉన్నపరిస్థితిలో, సమాచారంతెలుసుకున్న కౌన్సిలర్ దౌలు వారి అవసరాలను గుర్తించి చేయూతనిఅందించారుస్థానికఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాలమేరకుతక్షణమే హుటాహుటిన పిల్లిగుండ్ల కాలనీలో తగలపడిపోయినగుడిసె స్థలాన్ని పరిశీలించి వారిని పరామర్శించి, వారికిరూ5000రూపాయల నగదు అందించి మీరుధైర్యంగాఉండాలనికౌన్సిలర్,దవులుతెలిపారు.మండల అధికారి ఎమ్మార్వో కి ఫోన్ చేసి ఇట్టి విషయమును తెలియపరచగాఎమ్మార్వోస్పందించి,ప్రభుత్వం తరఫున వారికి ఏదైనా ఆర్థికసహాయంఅందిస్తామనిహామీఇచ్చారు.బుడగజంగాలసోదరి,సోదరులు విష్ణు ప్రియా దౌలు అన్న కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ,కార్యక్రమంలోదౌదర్పల్లి రాము,వీరేష్, పిల్లిగుండ్ల కాలనీ పెద్దలు కుమ్మరి అంజి, గొల్ల మధు, ఆకుల మధు, ఆర్ఎంపీ డాక్టర్ నవీన్,యూత్,సభ్యులు నరసింహ, బండల శ్రీను, కాలనీ సభ్యులు తదితరులుపాల్గొన్నారు

# చర్ల మండలంలో బిజెపి సభ్యత్వాల నమోదు కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని చింతకుంట,మొగళ్లపల్లి, గొంపల్లి గ్రామాలలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొండేటి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఓబీసీ మోర్చా జిల్లా ఇంచార్జ్ జన్ను వెంకట్ ,జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ అని, బూతు స్థాయిలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి మరోసారి %తీ%మా రికార్డ్ మేమే అధిగమిస్తామని అన్నారు. ప్రజలు బిజెపి వైపు ఉన్నారని, సభ్యత్వాలు తీసుకోడానికి స్వచంధంగా ముందుకు వస్తున్నారని తెలిపారు... ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షులు కొండేటి చంద్ర శేఖర్,ముత్యాల తాతజీ,అలెం సమ్మయ్య,సీనియర్ నాయకులు సాధం లోకనాధం,యడవల్లి శేషగిరి రావు, మాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి.

ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాల్లో మార్పు రాదా? ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి కుమార్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



రంగారెడ్డి జిల్లా: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలంటూ ఏఐఎస్ఎఫ్ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి కుమార్ పాల్గొన్నారు.విద్యార్థులు ర్యాలీగా కలెక్టరేట్‌కి చేరుకున్న సమయంలో, అక్కడ పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గ్యార క్రాంతి కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ వ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఎదురుచూస్తున్నారని, కాలేజీ యాజమాన్యాలు ఫీజు కట్టాలని విద్యార్థులను వేధిస్తున్నాయని అన్నారు.గత ప్రభుత్వం రూ. 8000 కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా ఉండటంతో పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, 10 నెలల తర్వాత కూడా ఈ సమస్యకు పరిష్కారం లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఈ సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్ బకాయిలను ఒకేసారి విడుదల చేయాలని గ్యార క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వందలాది విద్యార్థులు, నాయకులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# గంగవ్వకు హార్ట్ ఎటాక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ప్రస్తుతం బిగ్ బాస్ 8 సీజన్ నడుస్తుంది. ఇందులో వైల్డ్ కార్డు ఎంట్రీతో గంగవ్వ మరోసారి ఈ హౌస్‌లోకి అడుగు పెట్టారు. ఆ వెంటనే హౌస్‌లో అవినాష్‌తో కలిసి గంగవ్వ ఓ గేమ్ అద్భుతంగా ఆడి.. అందరికీ ఆశ్చర్యానికి గురి చేసింది. అలాంటి వేళ గంగవ్వకు హార్ట్ అటాక్ వచ్చిందంటూ ఓ న్యూస్ అయితే సోషల్ మీడియాను చుట్టేస్తుంది. ఆమెకు హార్ట్ అటాక్ రావడంతో బిగ్ బాస్ హౌస్ నిర్వాహకులు సైతం తీవ్ర ఆందోళన చెందారనే ఓ ప్రచారం సైతం సాగుతుంది.మై విలేజ్ షో ఫేమ్ గంగవ్వకు గుండెపోటు వచ్చిందంటూ సోషల్ మీడియాలో ఓ ప్రచారం అయితే జోరుగా సాగుతుంది. అయితే ఇందులో ఎలాంటి వాస్తవం లేదని మై విలేజ్ షో నిర్వాహకులు మంగళవారం హైదరాబాద్‌లో స్పష్టం చేశారు. ప్రస్తుతం బిగ్ బాస్ షోలో ఉన్న గంగవ్వ ఆరోగ్యంపై షో నిర్వాహకులకు కాల్ చేయగా.. అలాంటిదేమీ లేదని వారు చెప్పారన్నారు. గంగవ్వకు గతంలో ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. సీజన్ 8లో వైల్డ్ కార్డ్ ఎంట్రీతో గంగవ్వ బిగ్ బాస్ హౌస్‌లోకి వెళ్లిన సంగతి తెలిసిందే. గతంలో అంటే.. బిగ్ బాస్ సీజన్ 4లో గంగవ్వ పాల్గొన్న విషయం విధితమే.తొలుత మై విలేజ్ షోతో గంగవ్వ ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. అనంతరం పలు సినిమాల్లో సైతం ఆమె నటించి.. ప్రేక్షకులను మెప్పించింది. అలా బిగ్ బాస్ 4 హౌస్‌లో గంగవ్వ అడుగు పెట్టారు. అయితే హౌస్‌లో ఏసీ పడకపోవడంతోపాటు. సమయం సందర్భం లేకుండా టాస్క్ ఇస్తుండడంతో ఆమె తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దీంతో బిగ్ బాస్ హౌస్‌లోకి ప్రవేశించిన కొద్ది రోజులకే గంగవ్వ బయటకు వచ్చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వలిగొండ అక్టోబర్ 23 ప్రజా గొంతుక ప్రతినిధి







బుధవారం వలిగొండ మండలంలోని ఐకెపి కేంద్రాలు ఉన్న సెంటర్లను ఆయా గ్రామాల గ్రామ సంఘం అధ్యక్షురాలు వివోఏలు ప్రజాప్రతినిధులు మరియు అధికారుల ,మహిళా సంఘాల , డిఆర్.డి.ఏ సెర్ప్ అధ్వర్యంలో వలిగొండ. మండలంలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేయడం జరిగింది ఈ వానాకాల పంట ప్రభుత్వ మద్దతు ధర ఎ.గ్రేడ్,రకం 2320/- సాధారణ రకం వరి ధాన్యం కు 2300/-ధర ను పొందాలనీ ఎ.పి.యం జానీ . తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం , వర్కట్ పల్లి గోకారం, జాలు కాలువ, నెమలి కాలువ,బుర్లగడ్డ,లోతుకుంట, లింగా రాజు పల్లి,అక్కంపల్లి,నాతాళ్ళ గూడెం,మాందాపురం,రేడ్ల రేపాక,నర్సాయిగూడం,యం, తుర్కపల్లి, నర్సాపురం,దుప్పల్లి, వేముల కోండ,అధ్యక్షురాలు స్వరూప,గంధమళ్ళ మణెమ్మ,నాగెళ్ళి సూజాత,చెరక తిరుపతమ్మ,మారగోని వసంత ,దంతురి పద్మ,పుష్ప, రేణుక ,సరిత, రోజా,మమత, రాణి,లలిత, యాదమ్మ, జ్యోతి,మానస వివిధ పార్టీల నాయకులకు. సంజీవరెడ్డి కీసర రాంరెడ్డి,బాతారాజు బాల నరసింహ ఉండాడి సత్యనారాయణ, మల్లేష్,సిర్పంగి , స్వామి , మీసాల శేఖర్, మెట్టు సుధాకర్ రెడ్డి,నారి జంగయ్య,ఎర్ర బాలయ్య, సతీష్ గౌడ్, వి.ఓ.ఎ లు బాలమణీ, ఇందిరా, వైష్ణవి,చంద్రకళ, లక్ష్మి, వరలక్ష్మి,రమణ,సరళ, జంగయ్య,రాణీ ,మంగ,దేవేంద్ర, ధనుంజయ,సునిత,నవనీత, రమేష్,బాలమణి,సి.సి లు రవీందర్ అశోక్,హమాలీలు తదితరులు.పాల్గొన్నారు

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో సి సి ఐ పత్తి కొనుగోలు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



బుధవారం రోజు జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డు లో సీసీఐ సెంటర్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జె. డి. యం శ్రీనివాస్, డి. డి. యం వి. పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్ , ఆర్. డి. వో రమేష్ బాబు , సీసీఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్ , మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం , ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా , మార్కెట్ సిబ్బంది అడ్తిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మరియు అడ్తి దారులు మరియు ఖరీదు వ్యాపారస్తులు రైతులు, హమాలీ దాడువై కార్మికులు తదితరులు పాల్గొన్నారు. బుధవారం రోజు జమ్మికుంట మార్కెట్ కు 223 వెహికల్స్ లో 2221 క్వింటాళ్ల విడి పత్తి రావడం జరిగింది. ఇట్టి పత్తి ధరలు 6000 నుండి 7000 వరకు ధర పలకడం జరిగింది. మొదటిరోజు సీ సి ఐ 1 వెహికిల్ 12 శాతం రావడంతో కొనుగోలు చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ సీసీఐ కి అమ్ముకునే రైతులు మీరు పండించిన పత్తిని ఇంటి వద్దనే ఎండబెట్టి, శుభ్రపరిచి నీళ్లు చల్లకుండా తేమ శాతం 8% నుండి 12% వరకు ఉండాలని తెలిపినారు.

సీసీఐ కి అమ్ముకునే రైతులు మీ వెంట

1. ఆధార్ కార్డు జిరాక్స్
2. పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్
3. ఆధార్ తో అనుసంధానం చేసుకున్న బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్
4. ఆధార్ తో అనుసంధానం చేసుకున్న మీ యొక్క ఫోన్ కి వో. టి. పి. వచ్చే సెల్ ఫోన్ తప్పకుండ తీసుకొని రాగలరు.
5. సీసీఐ కి మద్దతు ధర 7,521/- నుండి 7,221.16

సీసీఐ వారు తేమ 12% శాతం దాటితే కొనుగోలు చేయరు. కావున రైతులందరూ గమనించి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలపడం జరిగింది.

# మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు



కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన ఆంగోత్ చందు అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే చందు ఇంటికి చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చందు మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తదుపరి చందు కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు నాయక్ మాజీ ఉపసర్పంచ శ్రీను నాయక్ మాజీ వార్డు సభ్యులు శ్రీను నాయక్ బీమాన్ నాయక్ నాయకులు గోపియ్య, కిషన్ నాయక్, మోతిలాల్,సక్రు,పాండు నాయక్, శంకర్ నాయక్ రాజు హరియా నాయకులు తదితరులు

# ఏసీబీకి చిక్కిన మరో తిమింగలం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పాల్వంచ విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజు.విద్యుత్ మీటర్ కనెక్షన్ విషయమై 26,000 రూపాయలు డిమాండ్ చేసిన లైన్ ఇన్స్పెక్టర్.ఇంటి యజమాని ఏ సి బి కి ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన ఏసీబీ 26 వేలు లంచం తీసుకుంటుండగా వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న వైనం ఈ ఆపరేషన్లో ఏసీబీ డీఎస్పీ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట లో పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానుల అధ్వర్యంలో ప్రభాస్ జన్మదినం సందర్భంగా బాణసంచాలు పేల్చి కేక్ కట్ చేసి హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు శివాజీ,మండల ఉపాధ్యక్షుడు రాంప్రసాద్ రెడ్డి, ఇల్లంతకుంట అధ్యక్షుడు అనిల్, సభ్యులురమేష్,సంపత్,లక్ష్మణ్,హరీష్,రవి,వంశీ,కిషోర్,వరుణ్,సుమన్,భాస్కర్,కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు: ఎస్పీ రోహిత్ రాజ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజ్ ఆదేశించారు. దొంగతనం కేసుల్లో చోరీ అయిన సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేసేలా కురిచేయాలన్నారు. కొత్త కొత్త టెక్నాలజీ తో సైబర్ నేరగాళ్లు ప్రజల బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను మాయం చేస్తున్నారన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పి రోహిత్ రాజ్ సూచించారు.

# రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్‌గా "వీర్లపల్లి శంకర్" ప్రమాణ స్వీకారం

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు హాజరు

చైర్మన్ వీర్లపల్లి శంకర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన అసెంబ్లీ, శాసనసభ స్పీకర్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం బుధవారం హైదరాబాద్‌లో జరిగింది, ఇందులో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మరియు మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా వీర్లపల్లి శంకర్ చైర్మన్‌గా ప్రమాణం చేశారు. చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, తనపై పెట్టిన బాధ్యతను నిష్పక్షపాతంగా నిర్వహిస్తానని, సుమారు 60 ప్రభుత్వ రంగ సంస్థల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి తనకిప్పించిన ఈ అవకాశం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిజెపి కార్యకర్త రమేష్‌కు నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



ప్రజా గొంతుక/ రంగారెడ్డి జిల్లా బ్యూరో

నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త రమేష్ ఆకస్మిక మృతి చెందడం తెలిసిన వెంటనే బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆయనకు నివాళులు అర్పించారు. రమేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, వారికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. విష్ణువర్ధన్ రెడ్డితో పాటు బిజెపి నాయకులు చేగు సుధాకర్, లక్ష్మణ్ గౌడ్, కాంట సురేందర్, నర్సిములు గౌడ్, వెంకటేష్ గౌడ్, అశోక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చేతబడి వస్తుందనే నెపంతో ఇంటి నుంచి వెళ్లగొట్టిన కుమారుడు, కోడలు, మనుమండ్లు,



వీధిన పడిన వృద్ధ దంపతులు ఇంటి నుంచి వెళ్ల గొట్టిన వైనం విలేకరుల సమావేశంలో వెల్లడించిన వృద్ధ దంపతులు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

చేతబడి వస్తుందనే నెపంతో ఇంటి నుంచి వెళ్లగొట్టిన వైనం ఆత్మకూర్ ఎస్ మండలం కందగట్ల గ్రామంలో చోటుచేసుకుంది. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఆర్డీవో కార్యాలయం నందు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అర్రూరు నరసయ్య, భార్య అర్రూరు అనసూర్య, కందగట్ల గ్రామంలో వేరే నివాసం ఉంటున్నప్పటికీ ఇంటిలో ఉండొద్దని గత రాత్రి గృహనిర్బంధం చేసి భౌతికంగా కొట్టి మంగళవారం రాత్రివెల్లగొట్టారని వృద్ధ దంపతులు కన్నీరు మున్నీరై విలపించారు.తనకు ఉన్న ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ని కూడా కుమారుడే సేద్యం చేసుకుంటున్నాడని గత మూడేళ్లుగా ఎలాంటి ధాన్యము భుక్తము ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పెద్దమనుషుల సమక్షంలో సీజన్ కి ఐదు వేల రూపాయలు, పుట్టెడు వడ్లు ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ ఇవ్వడం లేదని వాపోయారు. పైగా భౌతికంగా మానసికంగా క్షోభకు గురి చేస్తున్న కుమారుడు, కోడలు, మనుమండ్లపై, చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆర్డీవో వేణుమాధవ్ కు వినతిపత్రం అందజేశారు .

# ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

మాడుగుల మండలంలోని పకీర తండ గ్రామపంచాయతీలో కోడావత్ నాజీ మరణించిన విషయము స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ట్రస్ట్ నుంచి వారి కుటుంబానికి 3000/ రూపాయలు పంపించగా మాజీ సర్పంచ్ లు విష్ణువర్ధన్ రెడ్డి పద్మ జగదీష్ నాయక్ కుటుంబ సభ్యులకు అందజేశారు కార్యక్రమంలో నాయకులు భాషా జైపాల్ భక్యా శ్రీను విజేందర్ ఉడుతల యాదయ్య గౌడ్ శంకర్ నందు రవి ఇతర నాయకులు పాల్గొని తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు

# మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అరెస్టు



యాదాద్రి భువనగిరి అక్టోబర్ 23 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని అంబుజ సిమెంటు పరిశ్రమను ఏర్పాటు చేయొద్దంటూ ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తుండడంతో బుధవారం జరిగిన ప్రజాప్రయ సేకరణలో భాగంగా రామన్నపేట మండల కేంద్రానికి వస్తున్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యను చిట్యాల శివారులో పోలీసులు అరెస్ట్ చేశారు దీనితో తీవ్ర ఉద్రిక్తత.పరిస్థితిలు ఏర్పడ్డాయి. పోలీసులు రామన్నపేట మండల కేంద్రానికి. ఎవరు రాకుండా ఎక్కడికక్కడ ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామిని సిపిఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేసినప్పటికీ ప్రజలు పెద్ద ఎత్తున నిరసన జ్వాలలు ఎగురవేశారు నిరసనల మధ్యలనే ప్రజాభిప్రాయ సేకరణ చేశారు ప్రజలకు హాని కలిగిస్తున్నటువంటి అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ మాకొద్దంటూ ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి అవకాశం ఇవ్వాలి

/పల్చం సత్యం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి. పల్చం సత్యం ముదిరాజ్ చౌటుప్పల్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత ముప్పై ఏండ్లు గా పార్టీ లో ఉండి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు ఇందిరమ్మ కమిటీ లో అవకాశం కల్పించాలనీ ఆయన కోరారు. ఎవరికి వారు వివిధ పార్టీ లోకి వెల్లి మల్లి పార్టీలోకి వచ్చిన వారికి అవకాశాలు కల్పించినట్లు అయితే అసలైన కార్యకర్తలకు అన్యాయం జరిగే అవకాశం ఉందనీ. పనిచేసిన కార్యకర్తలు ముఖ్యంగా ఉప ఎన్నికల్లో పనిచేసిన వారికి అవకాశం కల్పించాలని పల్చం సత్యం ముదిరాజ్ డిమాండ్ చేశారు.అట్లా వేసినట్లు అయితే నిజమైన కాంగ్రెస్ కార్యకర్తకు న్యాయం జరిగినట్లు అవుతుందని ఆయన అన్నారు.సీనియర్ కార్యకర్తలకు అవకాశం కల్పించాలనీ,లేని పక్షంలో త్వరలో అధిష్టానాన్ని కలిసి సమస్య వివరించి అధిష్టానం దృష్టికి తీసుకుపోతామని ఆయన అన్నారు.

# 50 ఏళ్ల పిడిఎస్యు పోరాట స్ఫూర్తి సభ ను విజయవంతం చేయండి.




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి వరంగల్ పట్టణంలో జరుగు పిడిఎస్యు 50 ఏళ్ళ పోరాట స్ఫూర్తి సభని విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు టేకులపల్లి మండల కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె గణేష్ మాట్లాడుతూ పిడిఎస్యు ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిందని, ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఉద్భవించిన విప్లవ విద్యార్థి సంస్థ గత 50 ఏళ్లుగా శాస్త్రీయ విద్యాసాధనకై, సమ సమజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమిస్తుంది. విద్యా రంగంలో సమస్యల పరిష్కారం కొరకు, విద్యాలయాల్లో కనీస మౌలిక వసతుల ఏర్పాటుకై, విద్య వ్యాపారికరణ, కాషాయికరణను వ్యతిరేకిస్తూ అవిరామ పోరాటాలు నిర్వహిస్తుంది.ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో పని చేస్తున్న సంస్థ తొలినాళ్ళలో జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, చేరాలు లాంటి ఎంతో మంది విద్యార్థులు అమరులయ్యారు. నేటి రెండు తెలుగు రాష్ట్రాలతోనే కాకుండా సోదర విప్లవ విద్యార్థి సంస్థలతో కలిసి దేశవ్యాప్తంగా విద్యారంగం సమస్యలపై, సమాజంలో జరుగుతున్న సామాజిక పోరాటాలలో భాగస్వామ్యం అవుతుంది. దేశ వ్యాప్తంగా పెరిగిపోతున్న బ్రాహ్మణీయ హిందుత్వ భావజాల పాసింజం కు వ్యతిరేకంగ 50 ఏళ్ల చరిత్రను స్మృచించుకుంటు రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల నందు అక్టోబర్ 25వ తారీఖున 50 ఏళ్ల పోరాట స్ఫూర్తి సభ ని నిర్వహిస్తున్నట్లు ఈ సభను విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.

# మా లక్ష్యం వికసిత్ భారత్

బీజేపీ సభ్యత్వ నమోదు పరిగి పట్టణ కేంద్రంలోని కొడంగల్ చౌరస్తా వద్ద పరిగి బీజేవైఎం ఆధ్వర్యంలో బీజేపీ నాయకులతో కలిసి సభ్యత్వ నమోదు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి,బీజేవైఎం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయి చరణ్ రెడ్డి, బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు మాధవ రెడ్డి,మారుతి కిరణ్ భూనేటి మాట్లాడుతూ నరేంద్ర మోదీ సంకల్పించిన వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడానికి బిజెపిని బలోపేతం చేయడంలో ప్రజల మద్దతు కావాలని అన్నారు.అదేవిధంగా ప్రజలు బిజెపిలో చేరి పార్టీని శక్తివంతం చేయడం వల్లే అభివృద్ధి చెందిన దేశంగా భారత్ తయారవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, విజయ్ భాస్కర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, రాము యాదవ్,బిజెపి పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి,పరిగి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఆఫీస్ సెక్రటరీ వెంకట్,బీజేవైఎం జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక, పరిగి టౌన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,బీజేవైఎం పరిగి అసెంబ్లీ కోకన్వీనర్ మనోహర్ గౌడ్, ఓబిసి మోర్చా పరిగి అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్, బీజేవైఎం పరిగి మండల అధ్యక్షులు రవికుమార్,బీజేవైఎం పరిగి పట్టణ అధ్యక్షులు సాయి చరణ్ గుప్తా,బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు సౌందర్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్,కన్నెల రాజు,ఓబీసీ మోర్చా టౌన్ జనరల్ సెక్రెటరీ సాయి మహరాజ్,బిజెపి పరిగి టౌన్ కోశాధికారి జైశ్రీరామ్,బిజెపి యువ నాయకులు నరసింహా,అజయ్, అనిల్ కుమార్,శంకర్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఆలోచన విరమించుకోవాలి

జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్
యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 23 ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లాలోని.రామన్నపేట మండల కేంద్రంలోని కొమ్మాయిగూడెం మధ్యలో నెలకొల్ప తలపెట్టిన అంబుజా సిమెంట్ కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణలో లాయర్లు, ప్రజలు, కార్మికులు కర్షకులు రైతులు,విద్యార్థులు, మేధావులు, అందరూ అభిప్రాయాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకతను వ్యక్తం చేశారని వెంటనే అంభుజా సిమెంట్ కంపెనీ నెలకొల్పాలని ఆలోచన విరమించుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి యజమాన్యాన్ని డిమాండ్ చేశారు జనం నివసించే ప్రాంతాలకు దగ్గరలో నెలకొల్పాలని ఆలోచన సరికాదని సిమెంట్ కంపెనీ కెమికల్, వాయు, నీటి, దుమ్ము, కాలుష్యం,విపరీతంగా ఉంటుందని అన్నారు.ప్రజల జీవనం విధానంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయని,వెంటనే ఈ కంపెనీ నిర్మించాలని ఆలోచనలు విరమించుకోవాలని ఆయన కోరారు.సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని ఆలోచన చేస్తే ఎంతటి వరకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. నూతనంగా నిర్మించ తలపెట్టిన ఐదు కోర్టుల భవనం 500 మీటర్ల సమీపంలో ఉందని త్వరలో నూతన కోర్టు భవనాన్ని శంకుస్థాపన చేయనున్నామని ఏడు మండలాలు పోచంపల్లి, నారాయణపురం, చౌటుప్పల్, మోత్కూరు, అడ్డగూడూరు, రామన్నపేట, వలిగొండ, నుండి వందల సంఖ్యలో ప్రజలు నిరంతరం కోర్టుకు వచ్చి వెళుతుంటారని ఆయన అన్నారు. వెంటనే అంబుజా సిమెంట్ కంపెనీ నెలకొల్పాలని ఆలోచన విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ లను నియమించాలి

టేకుల సోమవారం ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎస్ఎఫ్ఐ
వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు
వలిగొండ అక్టోబర్ 23 ప్రజా గొంతుక ప్రతినిధి.



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు అదేవిధంగా రాష్ట్రంలో వెంటనే విద్యాశాఖ మంత్రి పదవి భర్తీ చేయాలన్నారు అదేవిధంగా ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ పాఠశాలలలో స్కావెంజర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల కు వేతనాలు విడుదల చేయాలన్నారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి ఇన్ మైసోల్ల నరేందర్ పట్టణ నాయకులు ఏసోఫ్ చేగూరి లక్ష్మణ్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలపై దృష్టి పెట్టాలి

కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు




తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ ప్రాథమిక పాఠశాలకు కీర్తిశేషులు వీరబొమ్మ నారాయణ కీర్తిశేషులు వీరబొమ్మ లింగమ్మ జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ వీరబొమ్మ బిక్షపతి సభ్యులు వీరబొమ్మ రామ్మోహన్ లు సమకూర్చిన 6000 రూ/- వాటర్ ట్యాంకును స్కూల్ ప్రధానోపాధ్యాయులు మూడవత్ పాండు గారికి అందజేశారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం. పాండు గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో లయన్ పసుల లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే బాలబాలికలు ఉన్నతమైన లక్ష్యాలపై దృష్టి సారించినప్పుడే ఉన్నత శిఖరాలను అందుకుంటారని క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి తెలిపారు. నియోజకవర్గ స్థాయిలోనే పాఠశాలలకు నిరంతరం లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అండగా ఉంటుందని ఆయన అన్నారు.పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూర్చుటకు లైన్స్ క్లబ్ సభ్యులు ఎప్పుడూ ముందుంటారని ఆయన అన్నారు.ఈమధ్యకాలంలో తలకొండపల్లి హై స్కూల్ కు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు దోమ మోహన్ రెడ్డి గారు తలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.50 వేలు సమకూర్చినందుకు ఆయనను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడినటువంటి విద్యను అందించాలని విద్యార్థినీ విద్యార్థులు బాల్య దశలోనే సంస్కృతి, సభ్యత సంప్రదాయాలు గురువుల పట్ల గౌరవభావన కలిగించేటట్లు చూసే బాధ్యత వారిదేనని ఆయన అభివర్ణించారు. స్కూళ్లు విద్యార్థినీ విద్యార్థులు అంటే తమకు అమితమైన అభిమానమని అన్నారు. క్షేత్రస్థాయిలో 16 జిల్లాలకు ఆర్జేడిగా వ్యవహరించిన అనుభవం ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినీలు భావి పౌరులుగా ఎదిగి దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆయన తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన,వక్తృత్వ పోటీలునిర్వహించి ప్రత్యేక బహుమతులు సమకూరుస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న పాఠశాలలపై ఉన్న సమస్యల ను తన దృష్టికి తెస్తే క్లబ్ సభ్యులు సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఇంతకు క్రితమే మండల ప్రాథమిక పాఠశాల తలకొండపల్లిలో వంటగది మరమ్మత్తుకై లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో పద్నాలుగు వేల రూపాయలను సమకూర్చి ఇచ్చినట్లు ఆయన తెలిపార. ఈ కార్యక్రమంలో లయన్ ఏమిరెడ్డి పాండురంగా రెడ్డి గారు లక్ష్మా రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కోఆర్డినేటర్ కె. రామ్ రెడ్డి, జిల్లా చైర్మన్లు ఏం. చంద్రశేఖర్, ఏం. అంజయ్య, ఓంకారం, లయన్ సభ్యులు ఏమి రెడ్డి పాండురంగారెడ్డి, ఏ. శేఖర్ రెడ్డి, పాండురెడ్డి, మధుసూదన్ రెడ్డి, పెంటారెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, రామ్మోహన్, హాజరైనట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు మరియు స్కూల్ ఉపాధ్యాయులు సాయిబాబా, సాయికుమార్, విద్యార్థి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు రికార్డులు అందజేసిన డాక్టర్ వీరబాబు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్




మధిర మండలం మాటురుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో ఆశాలు అందర్నీ పిలిపించి వారికి సంబంధిత రికార్డులను (5) ఇవ్వడం జరిగింది. ఈ రికార్డు నందు 18 పనులు నమోదు చేయవలసి ఉంది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆశాలు మీ మీ గ్రామాలలో ప్రతి కుటుంబం మరియు కుటుంబ సభ్యుల వివరాలు ఆరోగ్య పరిస్థితులు వారి బాగోగులు తెలుసుకుంటూ అనారోగ్య సూచికలు కనిపించినట్లయితే వెంటనే వైద్యాధికారికి సంప్రదించే విధంగా సూచన చేయడం జరిగినది. కాలానుగుణంగా వర్షాలు అడపాదడపా పడుతున్న కారణం గా దోమల లార్వాలు అభివృద్ధి చెందకుండా అరికట్టే విధంగా సూచనలు చేయడం జరిగింది చిన్నపిల్లలు అనగా న్యూట్రిషన్ లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి సమతుల ఆహారం పొందేటట్లు న్యూట్రిషన్ సెంటర్ కు పంపుట కొరకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ సుభాషిని హెచ్ ఈ ఓ శరత్ బాబు హెచ్ ఎస్ నిర్మల జ్యోతి మరియు సతీష్ కుమార్ డి ఈ ఓ కిరణ్ కుమార్ ఎస్ ఎన్ పాల్గొనడం జరిగినది.

# త్రిబుల్ ఆర్ నోటిఫికేషన్ సమావేశాన్ని బహిష్కరించిన రైతులు

ప్రజా గొంతక న్యూస్ /చౌటుప్పల్





యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండల కేంద్రంలో త్రిబుల్ ఆర్ 3జి నోటిఫికెషన్ భూ నిర్వసితుల సమావేశాన్ని రైతులు బహిష్కరించారు. తదుపరి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని నినాదం చేస్తూ భూసేకరణకు ఒప్పుకోమని నార్త్ సైడ్ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ నీ ఓ ఆర్ ఆర్ నుండి 28 కిలోమీటర్ల కి పరిమితం చేశారని దీనివలన చౌటుప్పల్ మున్సిపాలిటీ రెండు మూడు భాగాలుగా విడిపోతున్నవని, 40 కిలోమీటర్లకు అలైన్మెంట్ మార్చితే మున్సిపాలిటీ విడిపోకుండా గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని, మున్సిపాలిటీ లోని భూముల బహిరంగ మార్కెట్ వాల్యూ సుమారుగా 2-5 కోట్లు, హెచ్ఎండిఏ ప్లాట్లు గజానికి సుమారుగా 20వెలు ఉండగా, ప్రభుత్వం మాత్రం నష్టపరిహారము ఎకరాకి 20 నుంచి 30 లక్షలు, హెచ్ఎండి ప్లాట్లలో గజానికి 5-6 వేలు వరకే ఇస్తా మంటున్నారని, గతంలో తమ భూములను ప్రభుత్వ ప్రాజెక్టులు అయిన నేషనల్ హైవేల కోసం, విద్యుత్ స్తంభాల కోసం మరియు నీటి కాలువల కోసం కోల్పోయామని ఇప్పుడు ట్రిపులర్ వలన ఉన్న కాస్త భూమి కోల్పోతున్నామని దీనివలన రైతులు బిచ్చగాళ్ళ అయిపోయే పరిస్థితి వచ్చిందని వాపోయారు.సౌత్ సైడు త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఓఆర్ఆర్ నుండి 40 కిలోమీటర్లకు చేస్తున్నట్లుగా నార్త్ సైడ్ అలైన్మెంట్ ని కూడా శాస్త్రీయబద్ధంగా 40 కిలోమీటర్లుకి మార్చాలని లేదా బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం ఇస్తూ జీవనోపాధి కల్పించాలని చౌటుప్పల్ ఆర్డీవో ని, చౌటుప్పల తహసిల్దార్ నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,చౌటుప్పల్ మాజీ జెడ్పిటిసి పెద్దేటి బుచ్చిరెడ్డి, బిజెపి మండల నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు బూర్గు కృష్ణారెడ్డి,మరియు వందలాది భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి:ఎంపీడీఓ కుసుమ.మాధురి

కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి



ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంపీడీఓ కుసుమ. మాధురి కోరారు.బుధవారం మేడిగ డ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలను స్థానిక ఏం.ఈ.ఓ పాండు తో కలిసి ఎంపీడీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు,మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు అందుతున్న బోధన సౌకర్యాలను ఎంపీడిఓ పరిశీలించారు.విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించేలా వారిని పాఠ్యాంశాల్లోని ప్రశ్న లను అడిగారు.ప్రభుత్వం సమకూర్చిన దుస్తులు, పాఠ్యపుస్తకాలు వివరాలను హెచ్ఎం స్వప్న ని అడిగి తెలుసుకొన్నారు.అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు.హరితహారంలో మొక్కలు నాటడం,నీటి ఆవశ్యకత,పరిసరాల పరి శుభ్రత తదితర విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించి,చైతన్యం నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంతోషి మరియు కార్యదర్శి వెంకటయ్య. విజయ్ రాథోడ్ పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి

తలకొండపల్లి మండలం అంతారం గ్రామనికి చెందిన ఎర్రోళ్ల ఎల్లమ్మ గారు మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలి పట్ల సానుభూతి తెలుపుతూ 3000/- రూపాయలు ఆర్థిక సాయంలా వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లింగగిరి గ్రామ రహదారి బురదమయం



ప్రజా గొంతుక న్యూస్, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామంలో బస్టాండ్ నుండి సర్వారం వెళ్ళు రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలతో నిండిపోయి కొద్దిపాటి వర్షానికే ఈ గుంతలలో నీళ్ళు నిలిచి రోడ్డు మొత్తం బురదమయమై లింగగిరి నుండి సర్వారం, సీతారాంపురం, గానుగ బండ,లక్ష్మీపురం గ్రామలకు వెళ్ళు పాదాచారులు, వాహనదారులు విద్యార్థులు నరకయాతన పడుతున్నారు. బురదమయమైన రోడ్డును వెంటనే బాగుచేసి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు

# కోళ్లదానసంచులలో జిల్లాలో జోరుగా రేషన్ బియ్యం దందా...





ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబగద్వాలజిల్లాలో అక్రమ రేషన్ బియ్యం దందాను అడ్డుకట్ట వెయ్యాలని అధికారులు ప్రయత్నం చేస్తున్నప్పటికీ,అడ్డుకట్ట వేయలేకపోతున్నారు అధికారులు. నేటికీజోగులాంబగద్వాలజిల్లాలోరేషన్,బియ్యం అక్రమ దందా జోరుగా సాగుతుంది.అక్రమార్కులు రేషన్ బియ్యాన్ని తరలించే విషయంలో కొత్తపంథాన్నికొనసాగిస్తున్నారు.గతంలోడీసీఎం,ఆటోలలోబియ్యాన్నిఅక్రమంగాతరలించేవారు . కానీకొందరుఎవరికి అనుమానం రాకుండా ఉండేనేపముతోబైకులపై కోళ్ల దాన సంచులలో అది కూడా బైకులపై ఆక్రమంగాతరలిస్తున్నారు. ధరూరుమండలకేంద్రం గుండా ప్రతిరోజు ఒక వ్యక్తిబైక్,పైఒక్కొక్కసారి (మూడు)సంచులచొప్పునప్రతిరోజు(మూడుసార్లు) రేషన్ బియ్యాన్ని అక్రమంగాతీసుకెళ్తున్నాడు. ఈ బియ్యాన్ని ఎక్కడినుండి కొనుగోలు చేస్తున్నారో తెలియదు కానీ! ప్రతిరోజు సదరు వ్యక్తి మూడుసార్లు ఈ బియ్యాన్ని జాంపల్లి, కోతుల గిద్ద మద్య ఉన్న (రాయచూర్,రోడ్డు)మాజీ జెడ్పీటిసి అయినా పద్మ వెంకటేశ్వర్ రెడ్డి కోళ్లఫారంకుతరలిస్తున్నట్టుతెలుస్తుందనీస్థానికులు అంటున్నారు.దాదాపుగా నేటికీ కొన్ని నెలల తరబడిఈఅక్రమ రేషన్ బియ్యం రవాణా కొనసాగుతూ వస్తుంది. ఏ అధికారి కూడా ఈ విషయంపై దృష్టిపెట్టడం లేదు. అధికారులు చొరవతీసుకొనిబీదవారుతినేరేషన్,బియ్యానికి అడ్డుకట్టవేయాలనిప్రజలుడిమాండ్,చేస్తున్నారు.

# లయన్ వాడి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ సద్దలచెరువు, కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయం వద్ద లయన్ వాడి యూత్ అధ్యక్షులు కొత్త మల్లి ఆధ్వర్యంలో బుధవారం సినీ హీరో ప్రభాస్ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రభాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి, టపాకాయలు పేల్చి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో లయన్ వాడి యూత్ సభ్యులు అభి, సంపత్, బబ్లు, వేణు, మల్లన్న, శివ, మతిన్, విజయ్, సమీర్, చందు, పండు, శశాంక్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు

# ప్రమాద బాధితునికి అందచేత

ప్రజా గొంతుక న్యూస్



పెబ్బేరు మండల పరిధిలోని తోమలపల్లి గ్రామానికి చెందిన హరికృష్ణకు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయి హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ అడ్మిట్ అవగా, అతని చికిత్స నిమిత్తం1లక్ష రూపాయల ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఇప్పించడం జరిగింది, ఇట్టి %బూజ% ని ప్రమాద బాధితుని సోదరునికి, హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్, కార్యాలయ సిబ్బంది %ఖ. దీ%.నాయుడు గార్లు అందచేశారు.ఇట్టి %బూజ% కి సహకరించిన ఎమ్మెల్యే గారికి మరియు గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, డైరెక్టర్ రామన్ గౌడ్, రంగన్న యాదవ్, ఉమేష్ గౌడ్, %ఎ%.రాము శ్రీను,చంటి, శివ కుమార్ గార్లకు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ఆల్ ఇండియా సమతా సైనిక్

## దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ గా జిల్లా రాములు.



ప్రజా గొంతుక అక్టోబర్ 23 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

ఆల్ ఇండియా సమత సైనిక్ దల్ స్థానిక ఆఫీసులో ఆల్ ఇండియా సమత సైనిక్. దళ్ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ గా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డాక్టర్ బుర్రి వెంకన్న జిల్లా కన్వీనర్ దళిత రత్న మద్దిమడుగు.బిక్షపతి నియామక పత్రాన్ని అందజేశారు నియామక పత్రం అందుకున్న జిల్లా రాములు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఈ సంస్థనిపూర్తిస్థాయిలో విస్తరింప చేస్తానని ఆయన అన్నారు మహిళా ఉపాధ్యక్షురాలు నక్క.శోభారాణి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత స్థాపించిన ఈ సంస్థని డివిజన్ స్థాయిలో అంబేద్కర్ ఆశయ సాధన కోసం ముందుకు తీసుకెళ్తామని ఆమె తెలియజేశారు చేకూరి రాజేష్ సహాయ కార్యదర్శి కండే ల వెంకన్న ఊరే సురేష్ ప్రధాన కార్యదర్శిగా సోషల్ మీడియా డివిజన్ కార్యదర్శిగా వ స్కుల అనిల్ నియమితులయ్యారు ఈ కార్యక్రమంలో మద్దిమడుగు నరేందర్ డివిజన్ నాయకులు వ స్కుల రాజ్ కుమార్ కండెల యేసు బాబు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పరిపాలన పటిష్టంగా

## నిర్వహించాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

గ్రామాలలో అనుమతి లేని నిర్మాణాలు జరగకుండ చూడాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





జిల్లాలోని గ్రామాలలో పరిపాలన పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రామగుండం, మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 3000 పైచిలుకు జనాభా గల 17 గ్రామ పంచాయతీల పాలన పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉన్న నిధుల నుంచి పెండింగ్ బకాయిలు పూర్తి స్థాయిలో చెల్లించాలని, బకాయిల చెల్లింపు,తరువాత ఉన్న నిధులు వినియోగిస్తూ గ్రామాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గుర్తించి ప్రత్యేక అధికారుల ద్వారా మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ నిరంతరాయంగా కొనసాగాలని, ప్రతి రోజు ఇంటి నుంచి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ తరలింపు, సెగ్రిగేషన్ షెడ్ వినియోగం పక్కాగా జరగాలని అన్నారు.గ్రామాలలో ఎటువంటి సమస్య ఎదురైన వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు.గ్రామాలలో ఎక్కడా అనుమతులు లేని నిర్మాణాలు జరగడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా 3వ విద్యుత్ వైర్లు ఉన్న పక్షంలో వివరాలను అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సి. ఎస్.ఆర్ .క్రింద బసంత్ నగర్ గ్రామంలో కేశోరాం సిమెంట్, పన్నూరు గ్రామంలో సింగరేణి సంస్థ వీధి దీపాలు, పారిశుధ్య బాధ్యత తీసుకునేలా గ్రామ పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ నెలాఖరు నాటికి గ్రామాలలో 80 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డి.ఎల్.పి. ఓ .లు, ఎం.పి. డి.ఓ.లు, ఎం.పి. ఓ.లు, పంచాయతీ సెక్రటరీ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి

## వీధి దీపాలు అందించిన మహేష్ గుప్తా.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 23:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో కొనుగోలు కేంద్రానికి రైతులు స్ట్రీట్ లైట్స్ అడగడం జరిగింది. వెంటనే శివంపేట మండలం మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా స్పందించి రెండు స్ట్రీట్ లైట్లు 120 వాట్స్ స్ట్రీట్ లైట్స్ లను ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లి సాయిలు, కుమారుడు పిల్లి మధు, వార్డ్ మెంబర్ బోన్ పుల్లయ్య, సంద్ర సుదర్శన్, బోన్ విట్టల్, గాండ్ల కిష్టయ్య, నరేష్ ,మంగల్పర్తి కుమార్ గ్రామ పెద్దలు,రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సాధన ఆసుపత్రిని ప్రారంభించిన మారుతి కిరణ్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని సాధన మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని బుధవారం రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు,పరిగి నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కులకచర్ల మండలం రామ్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన బంగారి ఆంజనేయులు ఆస్పత్రి స్థాపకులు. ఆయన ఆహ్వానం మేరకు మారుతి కిరణ్ బూనేటి వెళ్లి ఆసుపత్రిని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్,రామ్ రెడ్డి,రాజు,బిజెపి పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి,పరిగి మండల బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి అంజనేయులు, బీజేవైఎం పరిగి అధ్యక్షులు సాయి కిరణ్,పరిగి టౌన్ బిజెపి కోశాధికారి జైశ్రీరామ్,బిజెపి నాయకులు రవికుమార్,నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# సీటు సాధించిన వర్షాకు ఘన సన్మానం.

ప్రజా గొంతుక





పెబ్బేరు మండలం రాంపురం గ్రామానికి చెందిన ఆడం శారదమ్మ కొండల్ యాదవ్ ల కూతురు వర్షా ఎంబిబిఎస్ లో సీట్ సాధించడంతో వారి స్వగృహానికి వెళ్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు ఆధ్వర్యంలో పూలమాల శాలువలతో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి,పెద్దింటి వెంకటేష్, ఎద్దుల సాయినాథ్ ,%వీ% రాజశేఖర్, వీరాస్వామి, వడ్డె రమేష్ మోగులన్న,మధు యాదగిరి లుఅలాగే బి ఆర్ఎస్ నాయకులు సత్యారెడ్డి,మూర్తి,నాగరాజు, బీచుపల్లి లు ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఎంబిబిఎస్ పూర్తి చేసుకొని మంచి డాక్టర్గా ప్రజలకు సేవలు అందించాలని సందర్భంగా వారు అన్నారు.

# అలంపూర్,కోర్టునూతనన్యాయమూర్తిగా బాధ్యతలుచేపట్టిన,మిథున్ తేజ.

కేసులవిచారణలోన్యాయవాదుల సహకారం ఉంటుందన్నసురేష్,కుమార్.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.




అలంపూర్ జూనియర్ కోర్టుసివిల్,జడ్జిగామిథున్,తేజబుధవారంపదవిబాధ్యతలు చేపట్టారు.ఆయన కొల్లాపూర్,నుండిఅలంపూర్,కుబదిలీపైవచ్చారు. అలంపూరులో పూర్తిస్థాయిన్యాయమూరిగా(మూడు)సంవత్సరాలు పనిచేస్తారని అలంపూర్ (కోర్ట్ బార్ అసోసియేషన్)న్యాయవాదులసంఘంఅధ్యక్షుడుమలిపెద్ది.సురేష్,కుమారు మీడియాకు తెలిపారు. బుధవారం అలంపూర్ చేరుకొన్నన్యాయాధికారి మొదట(శ్రీశ్రీశ్రీజోగులాంబ,బాలబ్రహ్మేశ్వరస్వామివార్లను దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరంకోర్టుసమయానికి కోర్టుకుచేరుకొని వివిధ కేసులపైవిచారణ చేపట్టారు. అనంతరం బార్ అసోసియేషన్ వారి కార్యాలయంలో అధ్యక్షులు మల్లిపెద్ది.సురేష్,కుమార్,ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాగత కార్యక్రమంలో (నూతనన్యాయాధికారికి) శాలువా మరియు పూలబొకేలతోస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భగాన్యాయాధికారిమిథున్,తేజమాట్లాడుతూ, కోర్టు పరిధిలోని కేసులుత్వరగాపరిష్కరించడానికి,న్యాయవాదులసహాయసహకారాలుఅందించవలసిందిగా కోరారు. అలంపూర్, కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సురేష్ కుమార్ మాట్లాడుతూ కేసుల విచారణలో న్యాయవాదులు అన్ని విధాలాసహాయసహకారాలు అందిస్తామని ఆయన తెలియజేసారు.ఈ,కార్యక్రమంలోన్యాయవాదులు నారాయణ రెడ్డి,బారుఅసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎస్ ఈదుర్ భాష, ఇటిక్యాల యాకోబు, షాబాద్ తిమ్మారెడ్డి, నాగరాజు యాదవ్, శ్రీనివాసులు, ఆంజనేయులు, గజేంద్ర గౌడ్, నర్సింహులు, మధు, వెంకటేష్, శ్రీధర్ రెడ్డి, శ్రీమతి రాజేశ్వరి, వెంకట్రాముడు, సునీల్ కుమార్, ఉమాపతి, అబ్రోచ్,బాషాతదితరులు పాల్గొన్నారు.

# నీతి నిజాయితీ విలువలకు నిలువుటద్దం కామ్రేడ్ ఓంకార్

## ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**







నీతి నిజాయితీగా నిలువుటద్దం కామ్రేడ్ మద్ది కాయల ఓంకారని ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. అక్టోబర్ 17 నుండి 31 వరకు జరుగు తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ శాసనసభ్యులు ఎంసిపిఐయు నిర్మాత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం ఏపూర్ గ్రామంలో జరిగిన వర్ధంతి సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ నీతి నిజాయితీ విలువలకు ఆదర్శాలకు త్యాగాలకు నిలువెత్తు రూపం అమరజీవి అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ అని ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. భ్రష్టు పట్టిన రాజకీయాల్లో సిద్ధాంతాలకు విలువలకు తిలోదకాలు ఇచ్చి స్వార్థపూరిత ఆలోచనలతో పేద మధ్యతరగతి ప్రజలను దోచుకుంటూ ఇబ్బందుల గురిచేస్తున్న పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఓట్లు సీట్లు అధికారం లక్ష్యంగా కాకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎర్రజెండా కార్యకర్తలు మొక్కవోని దీక్షతో అనేక ఆటుపోట్లు నిర్బంధాలు ఎదురైన నిలబడి ముందుకు సాగుతున్నారు అంటే అందుకు స్ఫూర్తి కామ్రేడ్ ఓంకారెనని కొనియాడారు.ఓంకార్ త్యాగనిరతి ఎంతో ఆదర్శమని ఆ దిశలో కష్టజీవుల రాజ్యం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరాటంకంగా ముందుకు సాగుతామని తెలిపారు. వర్తమాన రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అంశంపై మాట్లాడుతూ ఒకే మతం అంటూ భిన్నత్వంలో ఏకత్వం లౌకిక విలువలను మంటగల్పుతున్నారని రాజ్యాంగంలో సామాజిక తరగతులకు అంబేద్కర్ కల్పించిన హక్కులను అమలు చేయకుండానే అడ్డుకుంటున్నారని అన్నారు మార్క్సిస్టం దోపిడిని వ్యతిరేకిస్తే అంబేద్కర్ ఆలోచన విధానం నీతి నిజాయితీ విలువలకు నిలువటద్దం అన్నారు. ఈ కార్యక్రమానికి ఎం సిపిఐ యు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అధ్యక్షత వహించగా సూర్యాపేట జిల్లా ఇన్చార్జి వసుకుల మట్టయ్య, ఎం సి పి ఐ యు కేంద్రకం సభ్యులు వరికుప్పల వెంకన్న, నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న, పార్టీ జిల్లా నాయకులు మోరపాక ఉగ్రయ్య, బచ్చుకోటయ్య ఉమేష్, లింగంపల్లి ఓంకార్, వైభవ్, కిరణ్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు

# ఆదాని అంబుజా సిమెంటు పరిశ్రమను ఆపకపోతే యుద్ధమే

చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్గొండ జిల్లా: అక్టోబర్: 23




నల్లగొండ జిల్లా రామన్నపేట చిట్యాల పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ కు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగింది. పరిసర గ్రామాల ప్రజలు పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ముక్తకంఠం తోటి ప్రజాభిప్రాయ సేకరణలో ఆదానీ అంబుజా సిమెంటు పరిశ్రమను రద్దు చేయాలని వేలాదిగా పాల్గొని వాళ్ళ గలాన్ని వినిపించడంతో పాటు పెద్ద ఎత్తున బ్యానర్లతో, ప్లకార్డ్స్ ,నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేస్తూ గో బ్యాక్ ఆదాని గో బ్యాక్ అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేసి మా భవిష్యత్తును ఆగం చేయొద్దు అని ఆపకపోతే యుద్ధం చేయడానికి సిద్ధమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ హెచ్చరించారు.ప్రజల ప్రాణాలను తీసే ఎలాంటి కంపెనీలు ఈ ప్రాంతంలోకి వచ్చిన భవిష్యత్తులో ప్రజలు తిరగబడతారని అలాంటి కంపెనీలకు మద్దతు ఇచ్చే ఏ ఒక్కరిని కూడా ప్రజలు క్షమించరని సిమెంట్ పరిశ్రమ నిర్మాణాన్ని చేపడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ముక్త కంఠంతోటి ప్రజలు వ్యతిరేకించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, నాయకులు ఏర్పుల రాకేష్,ఊట్కురి రమేష్,మాచర్ల యాదగిరి, ఏర్పుల గణేష్, చింతకింది అజయ్, ఏర్పుల రాజేష్,కుర్రు సునీల్, ఏర్పుల శ్రీ నాథ్ వివిధ గ్రామాల ప్రజలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ లకు అన్యాయం

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు యిరుద్రాక్షి నరసింహ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్గొండ జిల్లా :అక్టోబర్ 23



ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ లకు పూర్తిగా అన్యాయం చేసే ఈ డబ్ల్యూ ఎస్ తో పాటు జీవో 29 ని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నరసింహ డిమాండ్నల్లగొండ జిల్లా నిడమనూరు మండల కేంద్రం లో సమావేశ అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ తోపాటు జీవో 29 ని రద్దు చేయాలని ఈ యొక్క జీవోతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఉద్యోగాలలో రిజర్వేషన్లను కోల్పోవాల్సి వస్తుంది ఉద్యోగ నియామకలలో 90% మార్కులు వచ్చిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఉద్యోగ అవకాశం రావడం లేదు అదే ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ కోటాలో అగ్రవర్ణ కులాలకు 10% రిజర్వేషన్లు కల్పించి 50 శాతం కూడా మార్కులు లేని వారికి కూడా ఉద్యోగాలు వచ్చాయి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ను కేంద్ర ప్రభుత్వం ఎలాంటి కమిటీలు లేకుండా కమిషన్లు లేకుండా వెంటనే రిజర్వేషన్ను అమలుపరిచింది అదే ఎస్సీ ఎస్టీ వర్గీకరణ విషయంలో కమిషన్లు మరియు కమిటీలు ఆమోదించాలని ప్రజాభిప్రాయం కావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయి ఇప్పుడు వచ్చే ఉద్యోగ నోటిఫికేషన్ లలో పూర్తిగా అగ్రవర్ణాలకే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి తెలంగాణ రాష్ట్రంలో ఐదు శాతం ఉన్న అగ్రవర్ణ కులాలకు 10 శాతం రిజర్వేషన్ కేటాయించడం రిజర్వేషన్లను ఉల్లంఘించడమే దీనికి నిదర్శనం ముందుగా ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు మరియు జీవో 29 ని రద్దు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పూర్తిగా రిజర్వేషన్ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్నపాల రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతనబోయిన వెంకటయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు కొంచెం శంకర్ కొంచెం బాలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభిప్రాయ కార్యక్రమాల నిర్వహణకు పక్కా చర్యలు...

## బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



సమగ్ర కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా చేపట్టిన ప్రజాభిప్రాయ కార్యక్రమాల నిర్వహణకు పక్కా చర్యలు తీసుకోవాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. బుధవారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , బీసీ కమిషనర్ బాల మాయ దేవితో కలిసి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర కులాల స్థితిగతుల సర్వే పై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణ సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.బీసి కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ సమగ్ర కులాల సామాజిక ,ఆర్థిక , రాజకీయ విశ్లేషణ జరపాలని ఉద్దేశంతో ప్రభుత్వం సమగ్ర కులాల సర్వే చేపట్టిందని అన్నారు. కులగణన కేంద్రం పరిధిలో ఉందని తెలిపారు. బీసీ లే కాకుండా మైనారిటీ, ఎస్సి, ఎస్టి మొదలగు అన్ని కులాల సమగ్ర వివరాలు సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా కమిషన్ పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం కమిషన్ పర్యటన సంబంధించిన వివరాలు విస్తృతంగా ప్రచారం కల్పించాలని , కమిషన్ పర్యటించే ప్రాంతం, ప్రజాభిప్రాయ సేకరణ ఎక్కడ జరుగుతుందనే వివరాలు, ఉమ్మడి జిల్లా పరిధిలోని ఏ జిల్లా ప్రజలు ఏ సమయంలో రావాలి షెడ్యూల్ నిర్ధారించి ఆ వివరాలు ప్రింట్ -ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియా ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయానికి అనేక వర్గాలు వచ్చి తమ అభిప్రాయాలను అందిస్తున్నారని, అదేవిధంగా జిల్లాల్లో ఏ కులం, వర్గాల వారి ఆర్థిక సామాజిక పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అనుభవాల ప్రకారం ఒక నివేదికను కమిషన్ కు అందించాలని అన్నారు. సంచార జాతులు నివసించే ప్రాంతాలలో కూడా ప్రజాభిప్రాయ సేకరణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ వివరణ పై జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు ముందస్తుగా సమాచారం అందించాలని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు స్టేజి పై కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిసెంబర్ 9 లోపు సంపూర్ణ సమాచారం సేకరించాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. జూమ్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు సంబంధించి నవంబర్ 1న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో జరుగుతుందని, ఈ కార్యక్రమానికి పెద్దపల్లి నుంచి అన్ని కుల సంఘాలు, వర్గాల ప్రజలు , సంచార జాతుల వారు హాజరయ్యే విధంగా విస్తృతంగా ప్రచారం కల్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితవాడలు తండాలు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత

ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 10 కోట్లు మంజూరు ఎమ్మెల్యే జారె
ప్రజాగొంతుక అక్టోబర్ 23 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి





అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా మండలంలో సీతాయిగూడెం దామరచర్ల అయ్యన్నపాలెం రాజీవ్ నగర్ చంద్రుగొండ తిప్పనపల్లి రేపల్లెవాడ తుంగారం పోకలగూడెం మంగయ్యబంజర రావికంపాడు గ్రామాలలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ.విస్తృతంగా పర్యటించి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఆయా గ్రామాలకు వెళ్లి అందించడంతోపాటు వారి యోగక్షేమాలను తెలుసుకొన్నారు.పలు గ్రామాలలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారిని పరామర్శించి ఇబ్బందికర పరిస్థితులలో అండగా ఉంటానని మనోధైర్యం ఇచ్చి మెరుగైన వైద్యం అవసరం ఉన్నవారికి తన ద్వారా ఉచిత వైద్యం అందిస్తానని తన పరిధిలో ఉన్నటువంటి ఎల్ఓసిని పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అశ్వారావుపేట నియోజకవర్గంలోనే అత్యధికంగా ఉపయోగించుకోవడం జరిగిందని,తద్వారా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఎందరికో ఖర్చుతో కూడుకున్న ఆపరేషన్లను ఉచితంగా చేయించానని,అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరూ పార్టీలతో సంబంధం లేకుండా తనను సంప్రదించాలని ఉచితంగా వైద్యం చేయించడానికి కృషి చేస్తానని తెలిపారు.అలాగే ఇటీవల జిల్లా దిశ కమిటీ సభ్యులుగా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామానికి చెందిన బొర్రా సురేష్ గారు నియమితులైనందన వారి ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో జరుగుతున్న సన్మాన కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ మరియు వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ 2024-25 వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి:: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.**



ములుగు అక్టోబర్ 23: ఖరీఫ్ 2024-25 వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం 2024 -25 ధాన్యం కొనుగోళ్ల పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మద్దత్తు ధర క్వింటాల్ గ్రేడ్ %-%ఎ రకానికి రూ 2320 /- సాదారణ రకానికి రూ.2300 /- మరియు సన్న రకానికి అదనంగా రూ 500 /- చెల్లించడం జరుగుతుందని అన్నారు. కొనుగొలు కేంద్రాల యందు సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం వేరు వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రం లో సన్న దాన్యం నింపే గోనె సంచులకు ఎర్ర దారం తో కుట్టి వేయాలని, "%వా% " అనే అక్షరం ముద్రించాలని, దొడ్డు దాన్యం నింపు గోనె సంచులకు ఆకుపచ్చ దారం తో కుట్టి వేయాలని, సన్న దాన్యం, దొడ్డు దాన్యం వేర్వేరు లారీలలో నింపి రైస్ మిల్లులకు రవాణా చేయాలనీ తెలిపారు.జిల్లా లో మొత్తం 178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో 162 సన్నరకం ధన్యం కొనుగోలు కేంద్రాలు, మిగతావి దొడ్డు రకం ధన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రెండు ఒకే కేంద్రం లో కొనుగోలు చేయడం కుదరదని అన్నారు. వరి ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద త్రాగునీరు, టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. వరి సేకరణ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, పౌరసరఫరాల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో తేమ మిషన్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, అదేవిధంగా గోనె సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వా హకులు అన్ని నియమ, నిబంధనలను పాటిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండ వరి దాన్యం సేకరణ జరగాలని అన్నారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు కేంద్రాల లో సన్న రకం, దొడ్డు రకం ఏ విదంగా గుర్తించాలనే విధానం అవగాహన కల్పించారు. అలాగే కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వ నిర్దేశించిన ఎఫ్ఎక్యూ ప్రమాణాలను అనుసరించి కొనుగోలు చేయాలని రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ఏమైనా అవక తవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. కొనుగోలు విషయంలో మిల్లులకు ధాన్యం తరలించే అంతవరకు ఏమైనా సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ వానాకాలం ధాన్యం కొనుగోలు లో ఏవైనా సమస్యలు తలెత్తిన రైతులు లేదా, ఇతరులు ఈ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన, 24 గంటలు పని చేసే ఫోన్ నెంబర్ 9347416178 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా రాష్ట్రస్థాయిలో సైతం ధాన్యం సేకరణ, కొనుగోలు కు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1 9 6 7 లేదా, 180042500333 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆయన స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ సంపత్ రావు, జిల్లా కోపరేటీవ్ అధికారి సర్దార్ సింగ్, డి సి ఎస్ ఓ. షా ఫైజుల్ హుస్సేనీ, డి ఎం సి ఎస్ .రాం పతి, ఎఫ్ సి ఐ డివిజనల్ మేనేజర్ ప్రకార్ వర్మ జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, ఎం వి ఐ కిషోర్ బాబు, ఎల్డి ఎం జయ ప్రకాష్, తహసీల్దార్లు, ఐకెపి జిసిసి లీగల్ మెట్రాలజీ, కార్మిక శాఖ, రవాణా శాఖ, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, వివిధ సెంటర్ ఇన్చార్జిలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత రెడ్డి.




శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 23:

మెదక్ జిల్లా.నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండలం, చంది, నవాబుపేట్, లచ్చిరెడ్డిగూడెం, చెన్నాపూర్, చిన్నగొట్టిముక్ల, తిమ్మాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ కోఆప్షన్ మన్సూర్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్, బిక్షపతి రెడ్డి,మహిపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్, నరసింహారెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రైతులు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సొసైటీ సంఘంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:
హాలియా: అక్టోబర్: 23

నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ గీత కార్మిక సొసైటీ సంఘంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు కొమ్మనబోయిన రఘు గౌడ్, ఉపాధ్యక్షులు, పానుగుండ్ల సైదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి, బల్మూరు శ్రీశైలం గౌడ్, డైరెక్టర్లుగా, పులి సైదయ్య గౌడ్, పానుగుండ్ల వెంకన్న గౌడ్, కాకునూరి శేఖర్ గౌడ్, చింతపల్లి వెంకటయ్య గౌడ్, లింగాల రాంబాబు గౌడ్, తిరుమణి యాదగిరి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి ఎన్నికకు సహకరించిన గీత కార్మిక సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్లు


కల్లు గీత సహకార సంఘము లి., అనుముల
అనుముల (మం.), నల్లగొండ జిల్లా.
తేది : 22.10.2024.
:: నమూనా సంతకాలు ::
అధ్యక్షులు
సెల్ నెం. 90529 33099
ఉపాధ్యక్షులు
సెల్ నెం. 81066 24533
కార్యదర్శి
సెల్ నెం. 72075 83794
K. DASHARATHA
ఎన్నికల అధికారి
కల్లు గీత సహకార సంఘము లి.,
అనుముల(గ్రా.) అనుముల (మం.)


## కుంటలలో నిర్మిస్తున్న ఫామ్ హౌస్ వెంచర్.



తనిఖీ చేసిన మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 23:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామంలో 338 మరియు 339 సర్వేనెంబర్ గల అసైన్మెంట్ భూములను మరియు ఫిషర్స్ మెన్స్ గుల్ల కుంటలను అక్రమంగా నిర్మిస్తున్న ఫామ్ హౌస్ వెంచర్స్ ని తనిఖీ చేసిన మెదక్ అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు శివంపేట మండల ఎమ్మార్వో ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గైనిబైటి శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ ఆకుల శివకుమార్, మాజీ సర్పంచ్ జంగం దేవలింగం, వార్డ్ మెంబర్ గుండు శంకర్ జాలి మండల్ గామ శ్రీనివాస్ మెదక్ జిల్లా ఎన్ఎస్ యుఐ ప్రెసిడెంట్ ఆకుల నర్సింలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దిపల్లి వెంకటేష్, బట్టు రాజు, బొల్లారం శివకుమార్, కుల్ల అనిల్ కుమార్,బొల్లారం వికాస్, కుల్ల వెంకటేష్,కాలకంటి నర్సింలు, కాలకంటి శ్రీకాంత్,కుమ్మరి మహేష్ రైతులు పాల్గొనడం జరిగింది.

## ములుగు కలెక్టర్ దివాకర్ టి.ఎస్ ను కలిసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 23: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్ ను నూతనంగా ఎన్నికైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ బుధవారం కలెక్టర్ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛము అందించారు. కాగా, కలెక్టర్ నూతన కమిటీ కి ఈ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు సందర్భంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది తలేత్తకుండా చర్యలు తీసుకోవాలని చూచించారు. నియమ, నిబంధనలు ఉల్లంగించకుండా రైతుల సంక్షేమం కోసం మిల్లర్స్ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహోదరి రెడ్డి , కోశాధికారి ఎలగందుల మోహన్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ , ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అక్కల రఘోత్తం, సంయుక్త కార్యదర్శి భద్రయ్య, ఈసీ బాడీ మెంబర్ ఎల్ లక్ష్మీనారాయణ, బాయిల్డ్ మిల్లర్స్ శ్రవణ్ కుమార్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడాపూర్ మండలంలో జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే పర్యటన

**ప్రజాగొంతుక,చౌడాపూర్:**



చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ బుధవారం రోజున ఓ ప్రకటన లో మాట్లాడుతూ చౌడాపూర్ మండలంలోని మక్త వెంకటాపూర్,మందిపాల్ గ్రామాలల్లో ఉన్న అసెన్మెంట్ స్థలం సర్వే నంబర్ 49,208 గల స్థలం పర్యవేక్షణ కొరకు గురువారం రోజున వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,జిల్లా ఆర్డిఓ మక్త వెంకటాపూర్,మందిపాల్ గ్రామాలకు విచేయుచున్నారు. కావున ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయగలరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ మాట్లాడడం జరిగింది.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాఠశాలలో స్కావెంజర్ ఏర్పాటు చేసుకున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద నిర్మించిన డైనింగ్ హాల్ వినియోగించకపోవడం గమనించిన కలెక్టర్ దానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ లో ఫ్యాన్, విద్యుత్ సౌకర్యం కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ తనీఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల హెడ్మాస్టర్ ఎల్.మేరీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక**





జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు బుధవారం ఉదయం ఐ.డి. ఒ.సి. సమావేశ మందిరంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ తరఫున జిల్లాలోని అన్ని మండలాల స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు తమ పరిధిలో ఉన్న రోడ్లు ప్రమాద స్థలాలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ఉండటానికి తీసుకోవాల్సిన చర్యల పై ఒక్కో మండలం వారీగా పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ముఖ్యంగా వనపర్తి జిల్లా ద్వారా వెళుతున్న జాతీయ రహదారి పై బ్లాక్ స్పాట్ లను, జిల్లా రహదారులు, మున్సిపాలిటీల్లో గల రోడ్డు ప్రమాదాల స్థలాలను గుర్తించారు. జాతీయ రహదారి పై వెల్టూర్ జంక్షన్, పాలెం జంక్షన్, మదర్ థెరిసా కొత్తకోట కూడలి, ఆమడబాకుల, నాటేవల్లి, తోమాల పల్లి, ఆనంద భవన్ జంక్షన్ పెబ్బేరు, మోడరన్ హైస్కూల్ పెబ్బేరు, రాంగాపూర్ కూడలి లను ప్రధాన ప్రమాద స్థలాలుగా గుర్తించారు. గుర్తించిన ఈ బ్లాక్ స్పాట్ లలో సూచిక బోర్డులు, బ్లింకింగ్ లైట్లు, హై మాస్ట్ లైట్, తెల్ల రంబల్ స్టిక్స్, వాహనాలు పార్కింగ్ స్థలం వంటివి ఏర్పాటు చేయాలని కలక్టర్ సంబంధిత జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎక్కడైనా రోడ్డు ఆక్రమణకు గురి అయి ఉంటే వెంటనే నోటీసులు జారి చేసి తొలగించాలని ఆదేశించారు. జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలో, మండల స్థాయి రోడ్లు ఎక్కడెక్కడ ప్రమాద స్థలాలను గుర్తించారో అక్కడ కూడా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్ ల ఏర్పాటు, రాత్రి వేళల్లో కనిపించడానికి హై మాస్ట్ లైట్ ఏర్పాటు, రోడ్డు మలుపుల్లో ముళ్ళ పొదల తొలగింపు వంటి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు ఫ్లెక్సీ లు, ఇతరత్రా అడ్డంకులు, ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలోని ఆసుపత్రులు, షాపింగ్ కాంప్లెక్స్ లలో సెల్లార్ లు ఖచ్చితంగా ఉండాలని, సెల్లర్లను వాహనాలు పార్కింగ్ చేసేందుకు మాత్రమే ఉపయోగించే విధంగా చూడాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనాల పై ముగ్గురు ప్రయాణించడం, ఆటో రిక్షాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం తరచుగా చూస్తుంటామని అలాంటి వాటిపై కేసులు నమోదు చేయాలని పోలీస్, ఆర్టీఏ అధికారులను ఆదేశించారు. కొత్తగా వాహన లైసెన్స్ పొందిన వారికి, లైసెన్సు తీసుకోవాలనుకునే వారిని, గుర్తించి ట్రాఫిక్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ రహదారి పై ప్రమాదాలు జరిగిన వెంటనే 1033 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలి జాతీయ రహదారి పై ప్రమాదం జరిగిన వెంటనే తక్షణ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 1033 కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ నెంబరును విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. 108 కు ఫోన్ చేయడం, క్షత గ్రాతులకు సి.ఆర్.పి చేయడం, దగ్గరలోని ఆసుపత్రికి పంపించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగిన చోటికి ఆర్.టి. ఒ, వైద్య అధికారులు, పోలీస్ అధికారులు చేరుకొని తగు నివేదికలు సిద్ధం చేసి ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. రోడ్ల పై నడిపే కేజ్ వీల్ వాహనాలను గుర్తించి కేసుతో పాటు వాహనం సీజ్ చేయాలని పోలీస్, ఆర్టీఏ అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారుల సహకారం తీసుకొని కేజ్ వీల్ వాహనాలను గుర్తించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యల పై నివేదిక సమర్పించడం తో పాటు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు అమ్మాయిల భద్రత కొరకు 1098 టోల్ ఫ్రీ నెంబరును వినియోగించుకోవాలి బాల్య వివాహాలు అరికట్టేందుకు ఈ వారం పొడవునా వివిధ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలక్టర్ తెలియజేశారు. బాల్య వివాహాలు నివారించేందుకు అన్ని మండలాల్లో మండల స్థాయి కమిటీ లు, గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తహశీల్దార్లు, పోలీస్ ఇన్స్పెక్టర్ లు, పంచాయతీ సెక్రటరీ లు బాల్య వివాహాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత తల్లిదండ్రులు, వివాహంలో పాలుపంచుకునే వారందరి పై కేసులు పెట్టాలనిసూచించారు. పెళ్లి పెద్దలు, బ్రాహ్మణులకు, ముస్లింలలో పెళ్లి చేసే పెద్దకు, పాస్టర్లకు బాల్య వివాహాల పై అవగాహన కలించాలని వారు దగ్గరుండి పెళ్లి చేస్తే కేసులు బుక్ చేయాలని ఆదేశించారు.ప్రతి నెల 30 వ తేదీన నిర్వహించే సివిల్ రైట్ డే రోజుల బాల్య వివాహాల నియంత్రణ, అవగాహన కొరకు సైతం వినియోగించుకోవాలని సూచించారు.బాల్య వివాహాలుజరిగిన,అమ్మాయిల ఇవ్ టీజింగ్ జరిగిన, అమ్మాయిల పై జరిగే ఎలాంటి హింసల కైన 1098 కు ఫోన్ చేయాలని కలక్టర్ సూచించారు.జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి – జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి రోడ్డు భద్రతా కమిటీ సమావేశం అనంతరం అక్కడే మాదక ద్రవ్యాల నివారణ పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల తయారి, వినియోగం పై డేగ కన్ను ఉంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ లు ఏర్పాటు చేయడం జరిగిందనీ, కమిటీ సభ్యులను ఎప్పటికప్పుడు ఉత్తేజపరుస్తూ నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై అవగాహన కొరకు కొత్తకోట లో ట్రాఫిక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్తగా లైసెన్స్ పొందే వారికి ట్రాఫిక్ నియమాల పై అక్కడ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.దొంగతనాలు అరికట్టేందుకు, ఇతర సామాజిక భద్రతకు అవసరమైన సి.సి. కెమెరాలు సమకూర్చుకునేందుకు జిల్లా కలెక్టరు అవసరమైన మేరకు నిధులు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, రోడ్లు భవనాలు కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్, ఆర్డీఓ పద్మావతి, ఆర్టీఏ మానస, జాతీయ రహదారుల అధికారులు, పంచాయతీ రాజ్ ఈ. ఈ మల్లయ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, డా . సాయినాథ్ రెడ్డి, అందరూ ఎస్. ఐ లు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సంపూర్ణంగా వినియోగించేలా పటిష్టంగా చర్యలు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







మన జిల్లాలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని సంపూర్ణంగా వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధి హామీ పనులు పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 100 రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న జాబ్ కార్డు కుటుంబాలు తక్కువగా నమోదు అవుతున్నాయని, ప్రస్తుత సంవత్సరం కేవలం 360 మాత్రమే జరిగాయని అన్నారు. మన పనితీరు చాలా తక్కువగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో గత సంవత్సరం కంటే కనీసం 40 శాతం అధికంగా కుటుంబాలకు 100 రోజుల పని ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి కల్పించాలని, దానికి తగిన విధంగా పనులను గుర్తించి గ్రామ సభలను వెంటనే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మన గ్రామంలో సరాసరి వేజ్ 181 కంటే తక్కువ వచ్చే పనులు చేపట్టవద్దని కలెక్టర్ అన్నారు. గ్రామంలో 4,5 లొకేషన్లలో క్వాలిటీ పనులు జరగాలని, ఈ పనులు 100 రోజుల వరకు వండే విధంగా ప్లాన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం కంటే యావరేజ్ వెజ్ కనీసం 20 శాతం పెంచడం లక్ష్యంగా పని చేయాలని అన్నారు. జిల్లాలో జరిగే ఉపాధి హామీ పనులలో నాణ్యత ప్రమాణాలు పెంచాలని, రిజిస్టర్ లను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పనుల అవకతవకల గురించి సోషల్ ఆడిట్ చేయాలని ఫిర్యాదులు వస్తున్నాయని, ఆ సమస్య రాకుండా చూడాలని అన్నారు. భూగర్భ జలాల పెంపు, నీటి వనరుల సంరక్షణ సంబంధించిన పనులు ఉపాధి హామీ కింద చేపట్టాలని అన్నారు. ప్రతి నర్సరీలో 12 వేల మొక్కలు పెంచాలని, ప్లాంటేషన్ సీజన్ సమయానికి కనీసం 80 శాతం ఎత్తయిన నాణ్యత గల మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. గ్రామాలలో నూతన భవనాల నిర్మాణానికి జారీ చేస్తున్న అనుమతుల అనుగుణంగా నూతన మరుగుదొడ్డి (ఐ.హెచ్.హెచ్.ఎస్) నిర్మాణ ప్రతి పాదనలు వచ్చేలా చూడాలని అన్నారు. గ్రామాలలో మల్టీ పర్పస్ వర్కర్ల ద్వారా పారిశుధ్య పనులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఎంపిపి, జడ్పీ దగ్గర కొంత ఫండ్ అందుబాటులో ఉందని, గ్రామాలలో ఏదైనా అత్యవసర పనులు ఉంటే వెంటనే ప్రతిపాదనలు మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కె.రవీందర్, జడ్పీ సీఈవో, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఏ.పి.ఎం , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్ లు ప్రభుత్వం బిక్ష కాదు, విద్యార్థుల హక్కు ముлుగు జిల్లా ఏబీవీపీ కన్వీనర్ మేడుదుల మమన్

ఎబివిపి ఆద్వర్యంలో నేషనల్ హైవే పై రాస్తారోకో

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 23: ములుగు జిల్లా ఏబీవీపీ. ఆద్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మమన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన, ప్రజల బ్రతుకులు మారడం లేదని, గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని, స్వయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యవేక్షిస్తున్న విద్యారంగానికి బడ్జెట్ కనీస నిధులు కేటాహించకుండా, గతం కంటే తక్కువ (6.5%) కేటాయించడం అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యా రంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అవగతం అవుతుందనీ అన్నారు.పేద, మధ్య తరగతి విద్యార్థుల ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.7800 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం ఏమీపట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా పరిగణిస్తున్నాయి. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ చేయకుండా పేద విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 7500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చ రిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ములుగు నగర కార్యదర్శి అఖిల్ , శ్రీనాథ్ ,సాయిరాం,మహేష్ ,రోహిత్ ,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐకమత్యానికి నిదర్శనం గ్యార్మీ పండగ







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధిరామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో గ్యార్మీ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.హెడ్ క్వార్టర్స్ లో గ్యార్మీ పండుగ వేడుకలు కోలాహలంగా జరిగాయి. గ్యార్మీ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులతో కలిసి పోలీస్ కమీషనర్ , పోలీస్ అధికారులు ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించారు. ప్రతి ఏటా గ్యార్మీ పండుగను ముస్లిం సోదరులు ఎంతో సంతోషంగా, భక్తి శ్రద్దలతో జరుపుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలని, ఇతరుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు. గోదావరిఖని 5 ఇంక్లైన్ లోని మదర్స లో ఉండే పిల్లలకు సిపి గారు బట్టలను అందచేసారు.

కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు ,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసీపీ ఏఆర్ సుందర్ రావు, ఆర్ ఐ లు దామోదర్,మల్లేశం,శ్రీనివాస్,సంపత్, సిఐ లు,ఇన్స్పెక్టర్స్ ,వివిధ వింగ్స్ లోని ఎస్ఐ లు సిబ్బంది ,ఎఆర్ సిబ్బంది,స్పెసిఅపాల్ పార్టీ ,హెూం గార్డ్స్ , ముస్లిం మతపెద్దలు , సోదరులు పాల్గొనారు.

## కాంగ్రెస్ సర్కార్ విద్యా రంగంపై చిత్త శుద్ధితో ఉంది..







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన భవన నిర్మాణ కోసం స్థానిక కళాశాల ప్రిన్సిపాల్స్ తో మరియు కాంట్రాక్టర్లతో మరియు ఏఈ , ఈఈ తో కలిసి కళాశాలను పర్యవేక్షించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...విద్యారంగం పై కాంగ్రెస్ సర్కార్ చిత్త శుద్ధితో ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ప్రభుత్వ బాలికల కళాశాలకు కనీస వసతులు లేక గత 6 సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్నారు దాన్ని దృష్టిలో ఉంచుకొని బుధవారం రోజున సాయంత్రం కలశాలను సందర్శించడం జరిగిందని గతంలో కళాశాల ప్రిన్సిపాల్ గారు మరియు ఉపాధ్యాయులు కళాశాల అవసరాలను నా దృష్టికి తీసుకురావడంతో సడిఎఫ్ నిధుల నుండి రూ.2 కోట్ల రూపాయలతో బాలికల జూనియర్ కళాశాల నూతన గదులను మంజూరు చేయించడం జరిగింది అని అన్నారు. ఈరోజు సంబంధిత ఏ ఈ , ఈ ఈ తో పర్యవేక్షించడం జరిగింది. అతి త్వరలో అందరి ఆలోచన మేరకు ముందుకు పోతాము అని ఈ సందర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్, ఏ ఈ , ఈ ఈ , ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, పట్టణ కౌన్సిలర్లు, కాంట్రాక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆనాటి నుండి ఈనాటి వరకు రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

## పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం..

### మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,

### మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండలంలో, కట్కూర్, బండ నాగారం, లక్ష్మాపూర్, బోనకొల్లుర్, కేసిరెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లి బచ్చన్నపేట ,పోచన్నపేట, ఆలింపూర్ గ్రామాలలో పిఏసిఎస్, ఐకెపి కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం పండించిన నుండి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది తెలిపారు. గత పాలనలో వ్యవసాయం పనిముట్లపై, ఎరువులపై సబ్సిడీ ఎత్తేసిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సబ్సిడీలో రైతులకు అందించడం జరిగిందని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల కోసం ఉచిత కరెంటు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్ష పాతి అని మరోసారి నిరూపించుకుందని అన్నారు. గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరలను పంచి ,ఆ చీరలు ఒక్కటి కూడా ఉపయోగపడకుండా పోయాయని, మహిళలను అవమానపరిచారని అన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు పథకం పెట్టి ఈరోజు వారి చుట్టాలింటికి తల్లిదండ్రుల ఇంటికి, పిల్లల వద్దకు ఉచితంగా ప్రయాణం చేస్తూ ఆనందంగా ఉన్నారని అన్నారు. బావ బామ్మర్దులను (హరీష్ రావు కేటీఆర్)ఎర్రగడ్డ ఆసుపత్రికి పంపించాలని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రిని కోరుతున్నట్టుగా తెలియజేశారు. రానున్న రోజుల్లో పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు . ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, సీఈఓ బాలస్వామి, ఏపిఎం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, జంగిటివిద్యనాథ్ , అల్వాల ఎల్లయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ బేజాడి సిద్ధులు, ఎండి మసూద్,బాలకిషన్ గౌడ్ ,ఆముదాలమల్లారెడ్డి,మహాత్మ చారి, చెరుకూరి శ్రీనివాస్, జ్యోతి భాస్కర్, మట్టి బాలరాజు, మైపాల్ రెడ్డి, ఇప్ప శ్రీధర్ రెడ్డి, ఆకిరెడ్డి శ్రీధర్, తిరుపతి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, రాజేశం ,ఎద్దు హరీష్, శ్రీకాంత్, బోదాసు స్వామి, చింతల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.
















# ఎంజాయ్మెంట్ సర్వే పై రైతులు తమ అభిప్రాయాలను తెలియజేయాలి...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష










ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :బుధవారం పేట, రాజాపూర్ గ్రామంలో చేపట్టిన ఎంజాయ్మెంట్ సర్వే పై రైతులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని రాజాపూర్, బుధవారం పేట గ్రామాలలో అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రెవెన్యూ రికార్డు లు సరిచేయడానికి రామగిరి మండలం బుధవారం పేట, రాజాపూర్ గ్రామాలలో దాదాపు 700 ఎకరాల ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తి చేశామని అన్నారు. గ్రామంలో పూర్తి చేసిన ఎంజాయ్ మెంట్ సర్వే పై రైతులు ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నా దరఖాస్తు ద్వారా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.రైతుల అంగీకారం తో సర్వే నివేదిక ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు జారీ చేయుటకు గాను తహసీల్దార్, ఆర్.డి.ఓ.కు ఆదేశాలు జారీ చేశారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జి మంథని రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, రామగిరి మండల తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేకి వినతి పత్రం...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి పట్టణంలోని, మినీ ట్యాంక్ బండ్, ఎల్లమ్మ చెరువు సమీపంలోని, శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి నిధులుమంజూరు చేయాలని, ఆలయ కమిటీ సభ్యులు కోరడం జరిగినది. ఆలయం చుట్టూ సిసి రోడ్డు నిర్మాణం చేయాలని. స్టిల్ రెలింగ్, మరియు చెరువు నీళ్లు గుడి సైడు రాకుండా, రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేయాలని కోరడం జరిగినది. ఎమ్మెల్యే, నిధులు మంజూరు చేసి పనులు చేయించడం జరుగుతుందని. హామీ ఇవ్వడం జరిగినది.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, బొడ్డుపల్లి శ్రీనివాస్, గండు రంగయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, భూతగడ్డ సంపత్, పోతని పురుషోత్తం, దొడ్డుపల్లి జగదీష్, చంద్రగిరి రవి,.. నాయకులు వ్యవసాయ మార్కెట్, చైర్మన్. ఈర్ల స్వరూప, మున్సిపల్ మాజీ చైర్మన్. ఎల్ రాజయ్య గారు, నూగిల్ల మల్లయ్య, తాడూరి శ్రీమన్, శ్రీకాంత్, బొడ్డుపల్లి అశోక్, ముక్కెర సంపత్, దొడ్డు పల్లి చంద్రశేఖర్, బొడ్డుపల్లి వెంకటేశం,గుడికందుల శ్రీనివాస్, కంది మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తా...

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు










ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలంలోని రూపునారాయణపేట గ్రామంలో నూతనంగా హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి 80 కోట్ల రూపాయలను మంజూరు చేయడంతో బ్రిజ్ నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులతో,గ్రామస్తులతో మరియు సంబంధింత అధికారులతో కలిసి స్థలాన్ని పర్యవేక్షించిన అనంతరం గుంపుల గ్రామంలో అప్రోచ్మెంట్ బ్రిజ్ రోడ్డు గుంపుల నుండి తనుగుల, విలాసాగరం మరియు జమ్మికుంట వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో కాంట్రాక్టర్లతో మరియు సంబంధిత శాఖ అధికారులతో కలిసి రోడ్డు ను పర్యవేక్షించి భూమి పూజ చేసి రోడ్డు పనులు ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ,,

గుంపుల అప్రోచ్మెంట్ రోడ్డు బ్రిజ్ నిర్మాణం ద్వారా ఓదెల, శ్రీరాంపూర్ మండలాలకు ముఖ ద్వారం ఉండే రోడ్డు ధ్వంసం కావడం వల్ల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతుందటంతో దాన్ని దృష్టిలో ఉంచుకొని రోడ్డు పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని సంబంధిత కాంట్రాక్టర్ కూడా త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేస్తానని ఏ ఈ సమక్షంలోనే చెప్పడం జరిగిందని ఓదెల,శ్రీరాంపూర్ మండలాల రైతులు,ప్రజలు తరుచూ జమ్మికుంట పట్టణానికి ప్రయాణం చేస్తారని వారు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.రూపునారాయణపేట, పోత్కపల్లి, విలసాగరం,కోరపెల్లి,జమ్మికుంట వరకు ఈ బ్రిజ్ నిర్మాణం జరుగుతే మార్కెట్ కి వెళ్ళడానికి రైతులకు, ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది.. ప్రజల డిమాండ్ మేరకు ప్రభుత్వం నుండి మంజూరు చేపించడం జరిగింది. అదనంగా 20 నుండి 30 కోట్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. జిఓ నెంబర్ 801 ప్రభుత్వం నాన్ ప్లాన్ లో 80 కోట్ల రూపాయలతో మంజూరు ఇవ్వడం జరిగింది.ఈ బ్రిజ్ మంజూరు కోసం సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు కి, ఆర్- ఎన్,బి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి ఓదెల మండల ప్రజల పక్షాన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేశారు.ముఖ్యంగా ప్రజలకు,రైతు సోదరులకు ఈ బ్రిజ్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది.పెద్దపల్లి జిల్లాలోనే మానేరు ఒడ్డుకు ఉన్న మారుమూల గ్రామం మన రూపునారాయణపేట గ్రామ హై లెవల్ వంతెన నిర్మాణం జరిగితే మా గ్రామం కూడా సౌకర్యవంతమైన గ్రామంగా వేలువోదే అవకాశం ఉంటుంది కాబ్బటి ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదు...

ఓదెల మండలంలోని గుంపుల,రూపు నారాయణపేట, పోత్కాపల్లి, ఓదెల గ్రామాలల్లో బుధవారం రోజున సింగిల్ విండో,ఐకెపి సెంటర్లను మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, అధికారులతో కలసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ,,

గతంలో లాగా రైతులను మోసం చేసే పద్ధతిలో ధాన్యం కటింగ్ లేకుండా చూడాలని ధాన్యం అమ్మే అంతవరకే రైతుల బాధ్యతగా ఉంటారని అనంతరం పూర్తిగా సంబంధిత అధికారుల బాధ్యత వహించాలని ఇలాంటి అక్రమాలు అన్యాయం జరిగిన తీవ్ర చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని రైతు ప్రభుత్వంగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏమాత్రం అన్యం జరిగిన తాను ముందుండి రైతుల పక్షాన నిలబడతానని ఈ సందర్భంగా రైతులకు భరోసా ఇచ్చారు. బోనస్ విషయంలో ఓ రైతు అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే విజయరమణారావు స్పందిస్తూ రైతులకు పండించిన పంటలకు కచ్చితంగా బోనస్ డబ్బులు వస్తాయని ఏమాత్రం అనుమానం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ ఈ యాకన్నతో పాటు సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో కార్యదర్శి అంజిరెడ్డి, ఐకెపి ఎపిఎం లతా మంగేశ్వరి, చీకట్ల ముండయ్య, ఆకుల మహేందర్, చిన్న స్వామి, పుప్పాల శంకర్, బోదకుంట శంకర్, చింతం స్వామి, రెడ్డి రజనీకాంత్, భాస్కర్ రెడ్డి, అంకం రమేష్, బొంగుని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ బలోపేత సమావేశం



ప్రజా గొంతుక న్యూస్ చిన్నంబావి ప్రతినిధి అక్టోబర్ 23:-చిన్నంబావి మండలం, గడ్డబస్వపురం గ్రామంలో గ్రామ కార్యదర్శి గోపాల్ రెడ్డి, అధ్యక్షతన గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ బలోపేత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి ఎం.నరేందర్ సోషల్ వర్కర్ మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం గురించి మాట్లాడుతూ అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21సంవత్సరాలు, పూర్తి గా నిండిన తర్వాతనే వివాహం చెయ్యాలని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పిల్లల తల్లిదండ్రులు తొందరగా వివాహం చెయ్యడం వలన మా బాధ్యత తీరుతుందన్నా ఉదేశంతో బాల్య వివాహాలు చేస్తున్నారు.బాల్య వివాహాలు చెయ్యడం వలన పిల్లల చదువులు ఆగిపోవడం, చిన్నతనంలో వివాహం చెయ్యడం వలన వారికి వివాహం పై అవగాహన ఉండకపోవడం, చిన్న వయస్సు లో గర్భం దాల్చడం, రక్తహీనత ఏర్పడటం, పుట్ట బోయే బిడ్డ తక్కువ బరువుతో పుట్టడం, ప్రసవం సమయంలో తల్లి బిడ్డ ఇద్దరు చనిపోయే ప్రమాదం కూడా ఉంది అని వివరించారు. గ్రామం లో ఎవరైనా బాల్యవివాహం చేసినట్లు అయితే ఆ బాల్య వివాహానికి హాజరైన వారందరి పై పోలీస్ స్టేషన్లో కేస్ నమోదు చెయ్యడం జరుగుతుంది. ముఖ్యంగా అబ్బాయి పైన బాల్య వివాహ నిషేధ చట్టం ప్రకారం పాక్సో కేస్ నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుంది. బాల్య వివాహాల విషయంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ పటిష్టంగా పని చేస్తే బాల్య వివాహాలు మొదట్లోనే అరికట్ట వచ్చు అని అన్నారు. సంతానం లేని వారు ఎవరైనా ఉన్నట్లయితే సెంట్రల్ అడప్షన్ రిసోర్స్ అథారిటీ అనే వెబ్ సైట్ ద్వారా కూడా పిల్లల్ని దత్తత పొందే అవకాశం ఉంది అని వివరించారు.అలాగే బాల కార్మిక నిర్మూలన చట్టం, బాలికల పై వివక్ష మరియు నిర్లక్ష్యం, బడిమనేసిన పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టడం, గ్రామ స్థాయిలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ చెయ్య వలసిన పనులు అని అత్యవర సమయంలో బాలల కోసం ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 112, 100, కాల్ చేసి పిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు. ఈ సమావేశం లో గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకుంటాము ఒకవేళ ఎవరైనా ప్రయాత్నించిన వెంటనే పై అధికారులకు సమాచారం అందిస్తాము లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందిస్తాము అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐ.సీ.డి.ఎస్. సూపర్ వైజర్ ఆసియా బేగం, స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఏ.ఎన్.ఎం. రాధిక, అంగన్వాడీ టీచర్ వేనమ్మ, మహిళా సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు, పాల్గొన్నారు.

# నూత్తన వధూవరులను ఆశీర్వదించిన డా.కోట రాంబాబు



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో బోడిపల్లి ఏసుపాధం కుమార్తె ప్రియవాహిని, రమేష్ ల వివాహ వేడుకకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ మల్లిఖార్జున్ రెడ్డి, జమలయ్య, బొడిపల్లి మహేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తుంది..







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలో సి.ఆర్.ఆర్ రూ.2 కోట్ల 40 లక్షల రూపాయల నిధులతో ఎలిగేడు మండల కేంద్రము నుండి లాలపల్లి వరకు మరియు లాలపల్లి గ్రామంలో సి.ఆర్.ఆర్ నిధుల నుండి రూ.1 కోటి 60 లక్షల రూపాయలతో లాలపల్లి నుండి జూలపల్లి మండలం పెద్దాపూర్ ప్రధాన రహదారి వరకు బి.టీ రోడ్డు అలాగే ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలోని బీరన్న దేవాలయం ఆవరణలో ఎస్.డి.ఎఫ్ నిధులతో రూ.15 లక్షల రూపాయలతో గుడి ప్రహరీ గోడ నిర్మాణం మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అలాగే ఎలుగేడు, లాలపల్లి గ్రామం నుండి పెద్దాపూర్ గ్రామం, ఆర్%డ%బి వరకు బి. టి. రోడ్డు నిర్మాణం చేసుకోవడం జరుగుతుంది అని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అయినప్పటికీ ఇప్పటివరకు ఎలిగేడు మండలానికి దాదాపు రూ.30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని రాబోయే రోజులలో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. రాబోయే కొద్ది రోజులలో ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్ కూడా ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి అనుసంధానం చేస్తూ ఉన్న అన్ని మండల కేంద్రాల రోడ్డు మార్గాలను అభివృద్ధి పరుస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.